తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

ప్రజాజ్యోతి తెలంగాణ ఆదివారం 05-5-2024 పేజీల్-12

# ఎన్నికల వేళ భారీగా నగదు, నగలు పట్టివేత

## సింహభాగం హైదరాబాద్‌లోనే గుర్తింపు

## జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్



హైదరాబాద్,మే4: తెలంగాణ వ్యాప్తంగా వివిధ జిల్లాల్లో ఇప్పటి వరకు పెద్ద ఎత్తున నగదు పట్టుబడుతూనే ఉంది. అయితే కేవలం హైదరాబాద్ పరిధిలోనే భారీ మొత్తంలో డబ్బులు పట్టబడినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా వివిధ పార్టీల నేతలు ఇప్పటికే ప్రచారం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా నగదు, మద్యం, ఇతర వస్తువులు ఇతర రవాణా మార్గాల ద్వారా సరఫరా చేస్తున్నారు. వీటిపై ప్రత్యేక దృష్టి పెట్టారు జిల్లాలో వివిధ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు. ప్రత్యేక బృందాలుగా విడిపోయి అన్ని జిల్లాల్లో విస్తృతంగా తనిఖీ చేపట్టారు. ఇప్పటి వరకు రూ.21 కోట్ల 85 లక్షల 37 వేల 377 నగదుతో పాటు 16 కోట్ల 70 లక్షల 35 వేల 260 రూపాయల విలువ గల ఇతర వస్తువులు, 26,576.325 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని సీజ్ చేశారని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఎన్నికల కోడ్?ను ఉల్లంఘించినందుకు 276 మందిపై కేసులు నమోదు చేసి 274 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఎన్నికలకు సంబంధించిన నగదు, ఇతర

మిగతా 2లో..

# నేడు నీట్ ప్రవేశ పరీక్ష

## నిముషం ఆలస్యం అయినా నో ఎంట్రీ

హైదరాబాద్,మే4: దేశవ్యాప్తంగా వైద్యవిద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 5న నీట్ యూజీ-2024 ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఆదివారం మే 5న మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.20 గంటల మధ్య జరుగుతుంది. ఇప్పటికే అడ్మిట్ కార్డులను విడుదల చేసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ) పరీక్ష నిర్వహణకు అన్ని సన్నాహాలు పూర్తి చేసింది. ఈ పరీక్షకు 23,81,833 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. ఇంగ్లీష్, హిందీ, తెలుగు కాకుండా, ఈ పరీక్ష మొత్తం 13 భాషలలో పెన్,పేపర్ విధానంలో నిర్వహించబడుతుంది. ఎంబీబీఎస్, బీడీఎస్, బీఎస్ఎంఎస్, బీయూఎంఎస్, బీహెచ్ఎంఎస్ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రతి ఏడాది ఈ పరీక్ష నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో అభ్యర్థులు పరీక్ష మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. నిబంధనలకు, షరతులకు పరీక్ష నిర్వహణ కు సంబంధించిన నీట్ ఉమ్మడి వరంగల్ జిల్లా సిటీ కోఆర్డినేటర్ మంజుల దేవి వివరాలను వెల్లడించారు. నిమిషం ఆలస్యమైన నో ఎంట్రీ అన్నారు. పరీక్షకు 5205 మంది విద్యార్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా కేంద్రంలో 9 పరీక్ష కేంద్రాలున్నాయన్నారు. ఉదయం 11:30 నుంచే పరీక్ష కేంద్రంలోకి అనుమతి ఉంటుందన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఏదైనా ఒక ఐడెంటిటీ ప్రూఫ్ వెంట తీసుకురావలసి ఉంటుందన్నారు.

# ఎన్నికల తరవాత బిఆర్ఎస్ కనుమరుగు

## మరో 20మంది ఎమ్మెల్యేలు చేరుతారు: ఉత్తమ్



నల్లగొండ,మే4:
ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి సుమారు 20 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం ఉందని మంత్రి ఉత్తమ్ కుమర్ రెడ్డి అన్నారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత రాష్ట్రంలో బిఆర్ఎస్ కనుమరుగైపోతుందన్నారు. గత ఎన్నికల్లో 109 సీట్లు వచ్చిన బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లో కేవలం 39 సీట్లకు మాత్రమే పరిమితమైంది..ఇప్పటికే నలుగురు కాంగ్రెస్ పార్టీలో చేరారని చెప్పారు.

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బిజేపీలకు డిపాజిట్లు కూడా దక్కబోవన్నారు ఉత్తమ్. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు కూడా గెలవదని చెప్పారు. బీజేపీ మతాల మధ్య చిచ్చు పెట్టి మతతత్వ రాజకీయాలు చేస్తుందని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు తీసివేస్తారని.. కాంగ్రెస్ వస్తే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కలిపిస్తుందన్నారు. రిజర్వేషన్లు పెంచడానికి ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంటులో చర్చించానని చెప్పారు. నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీరారెడ్డిని ఐదు లక్షల మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# పిచ్చోడి చేతిలో రాయిలా ప్రభుత్వ పనితీరు

## రేవంత్‌వి చిల్లర మాటలు.. ఉద్దెర పనులు

## మీడియా సమావేశంలో కేటీఆర్ విమర్శలు




రాజన్న సిరిసిల్ల,మే4: తెలంగాణ ప్రభుత్వ పనితీరు పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ నాలుగున్నర నెలల కాలంలో చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు అని కేటీఆర్ మండిపడ్డారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ భవన్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. నిన్న సీఎం రేవంత్ రెడ్డి సిరిసిల్లకు తన ఎన్నికల ప్రచారంలో భాగంగా వచ్చినప్పుడు నేను ఈ ప్రాంత ఎమ్మెల్యేగా ఆశించింది.. ప్రభుత్వం నుంచి ఏందంటే.. నాలుగు మంచి మాటలు, చేసిన తప్పుని సరిదిద్దుకునే విధంగా మాట్లాడుతారని ఆశించాను. కానీ ఈ సీఎం వైఖరి గత నాలుగున్నర నెలలుగా చిల్లర మాటలు.. ఉద్దెర పనులు ఇది తప్ప చేసిందేమీ లేదు. ఒక పిచ్చోడి చేతిలో రాయి పెట్టినట్లు అనిపిస్తుంది. కేసీఆర్‌కు ఉల్టా పని చేసే విధంగా రేవంత్ ప్రవర్తిస్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొత్త జిల్లాలను తీసేస్తాం అంటున్నాడు రేవంత్ రెడ్డి. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కొత్తగా 23 జిల్లాలను ఏర్పాటు చేశారు. కొన్ని జిల్లాలకు మహానుభావుల పేర్లు పెట్టాం. అదే విధంగా మొదట కొన్ని జిల్లాలు ఏర్పాటు చేసిన తర్వాత స్థానిక ప్రజలు,

మిగతా 2లో..

# పెండింగ్ బిల్లులు చెల్లించండి

## కాంట్రాక్టర్ల అల్టిమేటమ్

హైదరాబాద్,మే4: పెండింగ్ బిల్లులపై కాంట్రాక్టర్లు జీహెచ్ఎంసీకి మరోసారి అల్టిమేటం జారీ చేశారు. ఈ నెల 18వ తేదీలోపు బకాయి బిల్లులన్నీ చెల్లించని పక్షంలో పనులు నిలిపివేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ శనివారం ఒక ప్రకటన విడుదల చేసింది. బల్దియా కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు పేర్కొన్నారు. వర్షాకాలం పనులు ఎవరూ చేయవద్దని, బిడ్‌లూ దాఖలు చేయొద్దని సూచించారు. ఇందుకు కాంట్రాక్టర్లు అందరూ అంగీకరించారన్నారు. ఇప్పటి వరకు పెండింగ్‌లో

మిగతా 2లో..

# పిచ్చోడి చేతిలో రాయిలా ప్రభుత్వ పనితీరు

మొదటిపేజీ తరువాయి..

స్థానిక నాయకులు పోరాటం చేసి సాధించుకున్న జిల్లాలు ఉన్నాయి. అందులో రాజన్న సిరిసిల్ల ఒకటి. ఆనాడు రాజన్న సిరిసిల్ల జిల్లా కోసం ప్రభుత్వంపై పోరాటం చేసి సాధించుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. అధికార వికేంద్రీకరణ జరిగిన తర్వాత ప్రభుత్వ సంక్షేమ పథకాలు చివరి వరకు అందాయి. ప్రజలకు లాభం జరిగింది. కానీ కేసీఆర్‌కు ఉల్టా చేస్తున్నారు రేవంత్ రెడ్డి. 3 వేల కోట్ల ఆర్డర్ల చీరలు ఇచ్చి చేనేతల బతుకు నిలబెట్టారు. చేనేతలకు కేసీఆర్ గౌరవాన్ని కల్పించారు. రేవంత్ వచ్చిన తర్వాత రంజాన్ తోఫా, బతుకమ్మ చీర, క్రిస్మస్ కానుక కట్ అయ్యాయి. కేసీఆర్ 125 ఫీట్ల అంబేద్కర్ విగ్రహాన్ని పెడితే దానికి రేవంత్ దండ వేయలేదు. నివాళులర్పించకుండా చేశారు.. అంబేద్కర్‌ను చెరలో పెట్టినట్టు రేవంత్ రెడ్డి అగౌరవపరిచాడు. నీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే.. కేసీఆర్ నాయకత్వంలో ఏర్పాటైన కొత్త జిల్లాలను కచ్చితంగా కొనసాగించాలి. కొనసాగించకపోతే ప్రజా ఉద్యమం తప్పదు. బీఆర్ఎస్ పార్టీనే నాయకత్వం వహిస్తుందని హెచ్చరిస్తున్నాం అని కేటీఆర్ తెలిపారు. పార్లమెంట్‌కు ఒక జిల్లా ఉండాలని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. మరి 33 జిల్లాల్లో ఏ జిల్లాలు కొనసాగిస్తారు.. ఏ జిల్లాలు తొలగిస్తారో స్పష్టం చేయాలి.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కరీనంరగ్, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉన్నాయి. ఈ రెండింటిలో ఏది ఉంచుతారో చెప్పాలి. నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో జగిత్యాల, నిజామాబాద్ ఉన్నాయి. ఈ విషయంలో కూడా స్పష్టత ఇవ్వాలి. పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాలు ఉన్నాయి. ఆదిలాబాద్ పార్లమెంట్ పరిధిలో ఆసిఫాబాద్, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలు ఉన్నాయి. వీటిలో ఏ రెండు జిల్లాలు ఎత్తేస్తారో చెప్పాలి. ఇవాళ పరిపాలన పిచ్చోడి చేతిలో రాయి ఉన్నట్లు ఉంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా వికేంద్రీకరణ చేయాలి. ఇంకా కొత్త డివిజన్లు, మండలాలు మున్సిపాలిటీలు ఏర్పాటు చేయాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇకనైనా చేసిన తప్పుకు చెంపలు వేసుకుని బుద్ధి తెచ్చుకోవాలి రేవంత్. నేతన్నల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయి. పిచ్చి వాగుడు మానుకొని నేతన్నలకు ఆర్డర్లు ఇవ్వండి.. మీకు దమ్ముంటే 6 వేల కోట్ల ఆర్డర్లు ఇవ్వు.. కాటన్ పరిశ్రమకు ఊతమిచ్చే విధంగా చేయ్. నేతన్నల ఉసురు తగిలే విధంగా దిక్కుమాలిన రాజకీయాలు చేయడం బంద్ చేయ్. ఊసరవెల్లి రంగులు మార్చినట్టు.. రేవంత్ రెడ్డి తారీఖులు మారుస్తున్నాడు. రుణమాఫీ 9వ తేదీ అన్నాడు.. ఇప్పుడేమో దేవుళ్ల మీద ఒట్లు వేస్తూ రోజుకో తేదీ అంటున్నాడు అని కేటీఆర్ విమర్శించారు.

## ఎన్నికల వేళ భారీగా నగదు, నగలు పట్టివేత

మొదటిపేజీ తరువాయి..

వస్తువులపై 582 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించారని తెలిపారు. 376 మందిపై ఎఫ్ఐఆర్?లు నమోదు చేసినట్టు వెల్లడించారు. ఎంసిసి ఉల్లంఘనలపై 38 ఫిర్యాదులు రాగా, అన్నింటిపై చర్యలు తీసుకున్నట్లు తెలిపారు ఎన్నికల అధికారి.కేవలం గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.14 లక్షల 582 నగదు, 3,55,584/-రూపాయల విలువైన వస్తువులను పట్టుకుని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ శాఖ ద్వారా 59.76 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకుని, 6 కేసులు నమోదు చేసి 7 మందిని అరెస్ట్ చేసినట్లు పేర్కొన్నారు. నగదు ఇతర వస్తువులపై 10 ఫిర్యాదులు రాగా వాటిని పరిష్కరించామని, 7 ఎఫ్ఐఆర్?లు నమోదు చేసినట్లు తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నాటి నుండి ఇప్పటివరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల ద్వారా రూ. 5,75,58,955/-, పోలీస్, ఐటి శాఖ ద్వారా రూ.15,79,84,182/-, ఎస్ఎస్?టి బృందాల ద్వారా రూ.29,94,240/- నగదు సీజ్ చేయడం జరిగిందని తెలిపారు.

## పెండింగ్ బిల్లులు చెల్లించండి

మొదటిపేజీ తరువాయి..

ఉన్న బిల్లులు చెల్లించాలని నెల క్రితం కమిషనర్‌కు లేఖ ఇచ్చామని, గత నెల 18వ తేదీ వరకు మీ చేతిలో ఉన్న అత్యవసర పనులు ఈ నెల 18వ తేదీ నాటికి పూర్తి చేయాలని అసోసియేషన్ కాంట్రాక్టర్లకు సూచించింది. తక్షణ మరమ్మతు బృందాలు (ఐఆర్‌టీ) పనులకు ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉందని, వచ్చే వర్షాకాలం పనులకు ఎవరూ బిడ్‌లు దాఖలు చేయవద్దని, బకాయి బిల్లుల కోసం పోరాడుతోన్న సంఘానికి సహకరించాలని కోరారు. ఈ నెల 18వ తేదీ నుంచి స్వచ్ఛందంగా కాంట్రాక్టర్లు పనులు నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతోన్న జీహెచ్ఎంసీ గత రెండు, మూడేళ్లుగా కాంట్రాక్టర్ల బిల్లులు పెండింగ్‌లో పెడుతోంది. రహదారుల నిర్మాణం, మరమ్మతు, నాలాల రిటైనింగ్ వాల్ నిర్మాణం, పూడికతీత తదితర పనులకు సంబంధించి దాదాపు రూ.1350 కోట్లు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని కాంట్రాక్టర్ల సంఘం ప్రతినిధులు తెలిపారు. వేతనాలు, అప్పులకు వాయిదాల చెల్లింపునకు ఇబ్బంది పడుతోన్న బల్దియా కాంట్రాక్టర్ల బకాయిలను దీర్ఘకాలంగా పెండింగ్‌లో పెట్టింది. ఆర్థిక సంవత్సరం ముగిసిన మార్చిలో, ఎర్లీ బర్డ్‌తో ఏప్రిల్‌లో సంస్థకు రూ.1000 కోట్లకుపైగా ఆదాయం వచ్చింది. అయినా బకాయిలు చెల్లించడం లేదని కాంట్రాక్టర్లు ఆరోపిస్తున్నారు. గతేడాది మార్చి నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, చేసిన అప్పులకు అధిక వడ్డీలు చెల్లించలేక ఆర్థికంగా చితికిపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పనులు నిలిపివేయాలనే నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు.

## బీఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో స్కామ్ లపై విచారణ చేపట్టాలి

### ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్, కేటీఆర్ ను అరెస్ట్ చేయాలి

### భూ స్కామ్‌ల కేసులో 'హరీష్ రావు 'ను అరెస్ట్ చేయాలి

### హరీష్ రావ్.. రాజీనామా కు సిద్దంగా ఉండు...సిద్ధిపేటలో నిన్ను ఓడిస్తాం

### మీడియా సమావేశంలో మైనంపల్లి హన్మంతరావు సవాల్, ఘాటు విమర్శలు

**మల్కాజిగిరి, మే 4, (ప్రజాజ్యోతి):** గత పదేళ్ళ బీఆర్ ఎస్ ప్రభుత్వం హయంలో జరిగిన వివిధ స్కామ్ లపై కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులను వెంటనే అరెస్ట్ చేసి విచారణ చేపట్టాలనిమల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ప్రభుత్వా నికి విజ్ఞప్తి చేశారు. మాజీమంత్రి హరీష్ రావు రాష్ట్ర వ్యాప్తంగా చేసినభూ స్కామ్ ల భాగోతం లో ఆయనను అరెస్ట్ చేయాలని కోరారు.ఆగస్టు 15 లోపు రైతులకు రూ 2 లక్షల రుణ మాఫీ చేస్తా నని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించిన క్రమంలో హరీష్ రావు స్పీకర్ ఫార్మట్ లో రాజీనామా చేసి, సిద్ధిపేటలో ఉప ఎన్నికలకు సిద్దంగా ఉండాలని సూచించారు. నీపై ఓ సామాన్య కాంగ్రెస్ కార్యకర్తను నిలబెట్టి ఈ సారి నిన్ను ఎన్నికల్లో ఓడిస్తానని సవాల్ విసి రారు. అవసరమైతే నీ పై నేను నేరుగా పోటీ చేసి చిత్తు చిత్తుగా ఓడిస్తా నన్నారు. శనివారం ఆనంద్ బాగ్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మైనంపల్లి హన్మం తరావు మాట్లాడు తూ... బీఆర్ఎస్ ప్రభు త్వం హయంలో మాజీ ముఖ్య మంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావులు చేసిన వివిధ స్కామ్ లు, ఫోన్ ట్యాపిం గ్ తతంగంలో వారి పేర్లు బయటకు వస్తున్నందున, వారిని వెంటనే అరెస్ట్ చేసి, విచారించాలని డిమాండ్ చేశారు. హరీశ్ రావు రాష్ట్రమంతా అనేక స్కామ్ లు చేశారని ఆరోపించారు. హరీశ్ రావుపై ల్యాండ్ గ్రాబింగ్ కేసు నమోదు చేసి జైలు కు పంపాలని రాష్ట్ర ప్రభు త్వాన్ని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి డైనమిక్ లీడర్ అని, ఆయన కాయకష్టం వల్లనే నేడు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందని చెప్పారు. అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే 5 గ్యారంటీలను సీఎం రేవంత్ రెడ్డి అమ లు చేశారని వివరించారు. చెప్పారు. 10 సంవత్స రాల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలేవి అమలు చేయకుండా,కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.డబల్ బెడ్ రూం ఇళ్ళు, దళిత బంధు పథకం అర్హులైన పేదలు అందరికి ఎందుకు ఇవ్వలేదని ఆయన ప్రశ్నించారు. ఏ కొద్ది మందికో ఆ పథకాలను అమలు చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలలోనే 5 గ్యారెంటీ పథకాలను అమలు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏ మాత్రం కొంత సమయం ఇవ్వకుండా, బీఆర్ ఎస్ నేతలు ఇలాగే పిచ్చి పిచ్చి కూతలు కూస్తే, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమ న్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ ఎస్ కు ఒక్క ఎంపీ సీటు రాదని తేల్చి చెప్పా రు. రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారని, వారే కాంగ్రెస్ ను గెలిపించు కుంటారని తెలిపారు. ఈ నెల 13 వ తేదీన జరగనున్న మల్కాజిగిరి పార్ల మెంట్ ఎన్నికలలో ప్రజలు 'చేతి' గుర్తు కు ఓటు వేసి మల్కాజిగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి పట్నం సునీతా మహేంద ర్ రెడ్డిని బంపర్ మెజారిటీ తో గెలిపించాలని ఆయన కోరా రు. ఈ సమావేశం లో పార్లమెంట్ కో కన్వీ నర్, టీపీసీసీ ఉపాధ్యక్షులు జి. వినోద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు హరివ ర్ధన్ రెడ్డి, పార్లమెంట్ ఎలక్షన్ మేనేజ్మెంట్ కో ఆర్డినేటర్లు నర్సింహారెడ్డి, నాయకులు చెన్నారెడ్డి, గుంజా శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, జీఎన్ వీ సతీష్ కుమార్, గుండా నిరంజ న్, సంతోష్ రాందాస్,బి కే శ్రీనివాస్, రఘుయాదవ్, పార్ధ సారథి,శ్యామ్ రావు, చిట్టి బాబు తదితరులు పాల్గొన్నారు



## ముదిరాజ్ ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం : మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి

**పరిగి, మే 04: (ప్రజా జ్యోతి)**

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం పూడూరు మండల పరిధిలోని జెకె ఫంక్షన్ హాల్ లో నిర్వహించారు. పూడూరు మండల ప్రజా ఆశీర్వాద సభకు మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి మరియు చెవేళ్ళ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ముదిరాజ్ కాసాని జ్ఞానేశ్వర్, పార్లమెంట్ పరిగి ఎన్నికల ఇన్చార్జ్ గట్టు రామచంద్ర రావు రాష్ట్ర యువ నాయకులు కొప్పుల అనిల్ రెడ్డి అలాగే నాగేందర్ గౌడ్ తో కలిసి ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు.



# దేవుళ్ళపై ఒట్టేసి కాలయాపన చేస్తున్న కాంగ్రెస్

**-కొండ విశ్వేశ్వర్ రెడ్డి రంజిత్ రెడ్డి టిఆర్ఎస్ ద్వారానే ఎంపీగా పరిచయమై ఇప్పుడు విడిపోయారు.**

**-కెసిఆర్ అధికారంలో ఉంటే పాలమూరు రంగారెడ్డి నీళ్లు నవాబుపేట్ కు వచ్చేవి.**

**-ఐదు నెలల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి ఏమిటి...?**

**-జాతర లాగా కదిలి వచ్చిన జనం.**

**-బీసీ బిడ్డలను బడుగు బలహీన వర్గాలను ఒకే తాటు పైకి తీసుకువచ్చింది బిఆర్ఎస్.**

**నవాబుపేట్ మే 4 (ప్రజా జ్యోతి)** నవాబుపేట్ మండల కేంద్రంలో లక్ష్మారెడ్డి గార్డెన్ లో శనివారం రాత్రి నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలిపించాలని ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మాయ మాటలు చెప్పి అధికారంలోకి రావడం జరిగిందన్నారు. 2000



ఇస్తున్న పెన్షన్ ని 4000 ఇస్తామని, కళ్యాణ లక్ష్మిని లక్ష రూపాయలు తులం బంగారం ఇస్తామని, గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకే ఇస్తామని, 200 యూనిట్ల కరెంటు బిల్లు చెల్లించవలసినది లేదని అదేవిధంగా డిసెంబర్ 9 లోగా రైతు రుణమాఫీ చేస్తామని ఈ విధంగా అనేక మాయమాటలు చెప్పి ప్రజల మధ్యలో సంక్షేమ పథకాలన్నీ పేరు పెట్టి ప్రజలను మోసం చేసి గెలిచారు అని అన్నారు. రైతు రుణమాఫీ డిసెంబర్ 9 చేస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటికి ఐదు నెలలు అవుతున్న ఎందుకు స్పందించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఎందుకు ఇప్పటి వరకు నెరవేర్చకపోవడం మీరే గమనించాలని తెలిపారు. ప్రజలు ఏది చెప్పినా నమ్ముతారని అనుకున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పార్లమెంటు ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించి ప్రజల యొక్క తీర్పు ఎలా ఉంటదో తెలిసే విధంగా చేయాలన్నారు. రైతులకు ఇబ్బంది కలిగే విధంగా ఈరోజు కరెంటు పోత ఎక్కువైందన్నారు. త్రాగునీరు కూడా గ్రామాలలో సరైన విధంగా అందడం లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ధ్యేయంగా భావించి వారికి ఏం కావాలో తెలుసుకొని వారి అభివృద్ధికి తొడ్పడటం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలవుతున్న ఇప్పటివరకు సంక్షేమ పథకాలు పేరు చెప్పి ప్రజలను మోసం చేస్తున్నారని అదే విధంగా సీఎం రేవంత్ రెడ్డి దేవుళ్ళ పైన ఒట్టు వేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్నారు. కొండే విశ్వేశ్వర్ రెడ్డిని చేవెళ్ల ఎంపీగా అదేవిధంగా రంజిత్ రెడ్డిని చేవెళ్ల ఎంపీగా ప్రజల మధ్యలోకి తీసుకొచ్చింది టిఆర్ఎస్ పార్టీ అని స్పష్టం చేశారు. మేలు చేసిన కేసీఆర్ మరిచిపోయి కాంగ్రెస్ పార్టీలో చేరిన రంజిత్ రెడ్డి కి ఓటు ద్వారా మనమందరము తగిన గుణపాఠం చెప్పాలన్నారు. మాజీ సీఎం కెసిఆర్ అధికారంలో ఉంటే ఈ ఐదు నెలలలో పాలమూరు రంగారెడ్డి నీళ్లు మన నవాబుపేట్ కూడా వచ్చేవని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా గ్రామాలలో నీటి కొరత ఏర్పడడం జరిగిందన్నారు. ఈ ఐదు నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది అభివృద్ధి ఏముందన్నా రు. సంక్షేమ పథకాల పేరుతో



ప్రజలను మోసం చేయడం తప్ప అభివృద్ధి ఏమి లేదని చెప్పారు. అలాగే సమాజంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే బీసీలు ఎస్సీ, ఎస్టీ మైనార్టీ బడుగు బలహీన వర్గాలంతా ఒకే తాటిపైకి తీసుకువచ్చి వారికి కావలసిన అభివృద్ధి దశలో నడిపించిన వ్యక్తి కెసిఆర్ అని తెలిపారు. అందుకే ఇప్పుడు బి ఆర్ ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ని అత్యధిక మెజార్టీతో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. కాసాని జ్ఞానేశ్వర్ ని ఆశీర్వదించడానికి వచ్చిన మీ అందరిని చూస్తే జన జాతరగా అనిపిస్తుందని తెలిపారు.

ఈ సందర్భంగా కాసాని జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ... ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఐదు సంవత్సరాలుగా జిల్లా పరిషత్ చైర్మన్ గా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. బిసి బిడ్డలకు చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిగా నిలబెట్టడం కోసం సబిత ఇంద్రారెడ్డి కెసిఆర్ తో మాట్లాడి ఒప్పించి మన బీసీల అందరిని ఏకతాటిపై తీసుకురావడం కోసం వారు చేసే ప్రయత్నానికి కృతజ్ఞత తెలిపారు. ప్రజలకు అభివృద్ధి చేయాలని బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందే విధంగా వారు సమాజంలో కూడా అభివృద్ధిలో ఉండే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈనెల 13వ తేదీన ఈవీఎం లో మొదటి నెంబర్ బి ఆర్ ఎస్ పార్టీ కారు గుర్తు కు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ మాజీ చైర్మన్ స్వామి గౌడ్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, చేవెళ్ల నియోజకవర్గం అసెంబ్లీ ఇంచార్జ్ రాంబాబు, నవాబుపేట్ జెడ్పిటిసి కాలే జయమ్మ, మండల ఎంపీపీ భవాని రవికాంత్, మండల అధ్యక్షుడు నాగిరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జి ప్రశాంత్ గౌడ్, సొసైటీ చైర్మన్ పోలీస్ రామ్ రెడ్డి, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలి,

బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డి,

బషీరాబాద్ మే 4 ప్రజా జ్యోతి

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం రోజు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, శ్రీశైల్ రెడ్డి, ఏకాంబిరి దేవాలయంలో ప్రత్యేక పూజలు పురస్కరించుకొని, ఎక్మాయి,మైల్వార్ పలు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ





కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తూ, చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీశైలల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడం జరిగింది, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఒక లక్ష తులం బంగారం అని ఇంతవరకు ఏ ఒక్క కుటుంబానికి ఇవ్వలేకపోయారు ప్రజలను మోసం చేశారు, రైతు కూలీలకు రూపాయలు 12000 అన్నారుఎక్కడైనా ఇస్తున్నారా, మహిళలకు 2500 రూపాయలు అన్నారు, రైతులకు డిసెంబర్ 9 తారీఖు నాడే 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నాడు, చేయలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను అయోమయం చేస్తున్నాడని పేర్కొన్నారు, బిజెపి వారు మతం పేరు చెప్పి ఓట్లు వేయించుకోవాలని, చూస్తున్నారు, వారు కేంద్రంలో 10 సంవత్సరాలు ఉండి తెలంగాణకు ఏం అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు పటేల్, డైరెక్టర్ అశోక్ గౌతం, హనుమంత్ రెడ్డి, అనంతయ్య, మాజీ సర్పంచ్ సువర్ణ ముకుంద్, మాధవరెడ్డి, బిర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 'మామ' గెలుపు కోసం కోడలు ప్రచారం

**మౌలాలి, మే 5, (ప్రజాజ్యోతి):** మల్కాజి గిరి పార్లమెంట్ నియోజ కవర్గం బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని ఆయన కోడలు ఈటల క్షమిత కోరారు. మౌలాలి డివిజన్ కార్పొ రేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ ఆధ్వర్యం లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆమె , మౌలాలి కమాన్, హను మాన్ నగర్, ఆర్టీసీ కాలనీ లలో ఇంటి ఇంటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలను కలిసి బీజేపీ ఆధ్వర్యంలో రూపొందిం చిన కరపత్రాలను పంపిణీ చేశారు. త్వరలో జరగ బో యే లోక్ సభ ఎన్నికల్లో 'కమలం' గుర్తుకు ఓటు వేసి, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ను గెలిపించాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమం లో బీజేపీ సీనియర్ నేత గున్నాల శేఖర్ యాదవ్, డివిజన్ ప్రెసిడెంట్ సాయి బాబు, ప్రచార కమిటీ చైర్మన్ సింగం లింగారావు,మేకల మోహన్ యాదవ్ , పూల పల్లి జగదీష్ యాదవ్, బీజేవైఎం వంశీధర్ రెడ్డి, అఖిల్ భరద్వాజ్, శివ గౌడ్ వెంకటేష్ నేత, మల్లారెడ్డి, రాజు, సాగర్, ఒగ్గు మురళీ, నటరాజ్, నర సింహచారి, మహేష్, జైశ్రీరామ్ కిరణ్, ఫణీంద్ర రావు, పవన్ గౌడ్,జహం గీర్ తదితరులు పాల్గొ న్నారు.



## దిల్ రాజు సంస్థలో విజయ్ దేవరకొండ కొత్త సినిమా

విజయ్ దేవరకొండ హీరోగా ప్రముఖ నిర్మాత దిల్ రాజు మరో కొత్త ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని రాజా వారు రాణి గారు ఫేమ్ డైరెక్టర్ రవికిరణ్



కోలా రూపొందించున్నారు. రూరల్ బ్యాక్ డ్రాప్ లో సాగే యాక్షన్ డ్రామా నేపథ్యంతో ఈ సినిమా తెరకెక్కనుంది. ఈ సినిమా ఫార్మల్ అనౌన్స్ మెంట్ సందర్భంగా విజయ్ దేవరకొండ, దిల్ రాజు, డైరెక్టర్ రవికిరణ్ కోలా కలిసి తీసుకున్న ఫొటోను షేర్ చేశారు. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తున్న 59వ సినిమా ఇది. దిల్ రాజుతో కలిసి శిరీష్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. మే 9న ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియజేస్తామని మేకర్స్ వెల్లడించారు. విజయ్ కెరీర్ లో ఒక స్పెషల్ మూవీగా ఈ ప్రాజెక్ట్ ఉండబోతోంది. ఇటీవలే దిల్ రాజు విజయ్ కాంబోలో ఫ్యామిలీ స్టార్ రూపొంది ప్రేక్షకుల ముందుకొచ్చింది. వీరి కొత్త సినిమా ప్రకటన అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది.

## మే 19న డైరెక్టర్స్ డే ఈవెంట్

దర్శకరత్న దాసరి నారాయణరావు జయంతి సందర్భంగా నిర్వహించనున్న డైరెక్టర్స్ డే ఈవెంట్ కొత్త డేట్ ను ఇవాళ డైరెక్టర్స్ అసోసియేషన్ సభ్యులు వెల్లడించారు. హైదరాబాద్ ఫిలింఛాంబర్ లో జరిగిన దాసరి జయంతి వేడుకల సందర్భంగా ఈ అనౌన్స్ మెంట్ చేశారు. ఈ నెల 19న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో సాయంత్రం 6 గంటలకు చి డైరెక్టర్స్ డే ఈవెంట్ ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమంలో టాలీవుడ్ టాప్ డైరెక్టర్స్ పాల్గొంటున్నారు. దర్శకులు అనిల్ రావిపూడి, గోపీచంద్ మలినేని, హరీశ్ శంకర్, వశిష్ట, సాయి రాజేశ్, విజయ్ కనకమేడల, అనుదీప్ కేవి, నందని రెడ్డి వంటి డైరెక్టర్స్ పలు స్కిట్స్, షోస్ చేయనున్నారు. చిత్ర పరిశ్రమ నుంచి స్టార్ హీరోలు ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు. వేలాదిగా ప్రేక్షకుల మధ్య ఎల్బీ స్టేడియంలో ఘనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని దర్శకుల సంఘం ప్లాన్ చేస్తోంది.



## ఫీజు డబుల్ చేసిన సాయిపల్లవి

సినిమాను బట్టి రెమ్యునరేషన్ ఫిక్స్ చేస్తున్నారు హీరోయిన్స్. సినిమా బడ్జెట్ ను బట్టి, డేట్స్ ను బట్టి వారి ఫీజు డిమాండ్ ఉంటోంది. బాలీవుడ్ లో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీ



రామాయణంలో సీతగా సాయి పల్లవి నటిస్తోంది. ఈ సినిమాకు ఆమె తను రెగ్యులర్ గా తీసుకునే ఫీజుకు రెట్టింపు డిమాండ్ చేసిందట. డేట్స్ ఎక్కువ రోజులు ఇవ్వాల్సి ఉ ండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. నాలుగు కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకునే సాయి పల్లవి రామాయణంకు మాత్రం ఎనిమిది కోట్ల దాకా తీసుకుంటోందట. సీతగా సాయి పల్లవి బాగుంటుందని భావించిన మేకర్స్ ఆమెకు అడిగినంత ఇస్తున్నారు. రణ్ బీర్ కపూర్ శ్రీ రాముడిగా, యష్ రావణాసు-రుడి క్యారెక్టర్స్ లో నటిస్తున్న ఈ సినిమాను దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్నారు. ఇటీవలే రామాయణం సినిమా సెట్స్ మీదకు వెళ్లింది.

## ఓల్డ్ ఏజ్ వుమెన్ గా కనిపించనున్న అనుష్క

లాస్ట్ ఇయర్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టితో మంచి సక్సెస్ అందుకుంది అనుష్క. ఈ ఏడాది ఆమె ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్స్ చేస్తోంది. తెలుగులో క్రిష్ డైరెక్షన్ లో ఘాటి అనే సినిమాలో నటిస్తోంది అనుష్క. ఫీమేల్ ఓరియెంటెడ్ గా ఈ సినిమా తెరకెక్కుతోంది. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ జరుపుతున్నారు. మహిళా రైతు జీవితాన్ని తెరపై చూపించేలా ఈ సినిమా ఉండనుంది. ఈ మూవీలో అనుష్క కొన్ని సీన్స్ ఓల్డ్ ఏజ్ వుమెన్ గా కనిపించనుంది. గతంలో ఆమె బాహుబలి 2 లో ఓల్డ్ ఏజ్ వుమెన్ గా కనిపించింది. ఇప్పుడు మరోసారి అలాంటి క్యారెక్టర్ లో నటిస్తోంది. ఘాటి సినిమాను యూవీ క్రియేషన్స్ తో కలిసి ఫస్ట్ షో ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ నిర్మిస్తోంది. ఇది కాకుండా మలయాళంలో ఓ హారర్ థ్రిల్లర్ లోనూ అనుష్క నటిస్తోంది.



## 'గేమ్ ఛేంజర్' రిలీజ్ డేట్ ఇదేనా ?

రామ్ చరణ్ హీరోగా నటిస్తున్న గేమ్ ఛేంజర్ సినిమా రిలీజ్ డేట్ గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ నెట్టింట చక్కర్లు కొడుతోంది. శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు పాన్ ఇండియా స్థాయిలో నిర్మిస్తున్న ఈ సినిమాను సెప్టెంబర్ 27న థియేటర్స్ లోకి తీసుకొస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమా ఆల్మోస్ట్ ఫినిష్ అయ్యిందని, త్వరలో రిలీజ్ డేట్ అనౌన్స్ చేస్తామని ఇటీవల దిల్ రాజు వెల్లడించారు. పొలిటికల్ డ్రామాగా తెరకెక్కుతున్న గేమ్ ఛేంజర్ రామ్ చరణ్ కెరీర్ లోనే అత్యధిక కాలం షూటింగ్ జరుపుకున్న సినిమాగా మిగిలిపోయింది. దర్శకుడు శంకర్ ఈ సినిమాతో పాటు కమల్ హాసన్ తో ఇండియన్ 2 రూపొందిస్తున్న కారణంగా ఆలస్యం జరుగుతూ వచ్చింది. ఈ సినిమాలో కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తోంది. గేమ్ ఛేంజర్ రిలీజ్ డేట్ పై మెగా ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.



## "డబుల్ ఇస్మార్ట్" ముంబై షెడ్యూల్ ప్రారంభం

రామ్ హీరోగా నటిస్తున్న డబుల్ ఇస్మార్ట్ సినిమా కొత్త షెడ్యూల్ ముంబైలో బిగిన్ అయ్యింది. ఇది లెంగ్తీ షెడ్యూల్ అని సినిమాకు కీలకంగా ఉంటుందని మూవీ టీమ్ చెబుతున్నారు. మెయి-



న్ కాస్టింగ్ అంతా ఈ షెడ్యూల్ లో పాల్గొనబోతున్నారు. డబుల్ ఇస్మార్ట్ ముంబై షెడ్యూల్ ప్రారంభమైన సందర్భంగా మూవీ టీమ్ ఆన్ లొకేషన్ స్టిల్స్ షేర్ చేసింది. పూజా కార్యక్రమాల్లో డైరెక్టర్ పూరి తో పాటు నిర్మాత ఛార్మీ పాల్గొంది. మార్చి 8నే ఈ సినిమా విడుదల కావాల్సిఉండగా షూటింగ్ ఇన్ టైమ్ కు కాకపోవడం వల్ల వాయిదా వేశారు. కొత్త విడుదల తేదీని ఇంకా ప్రకటించలేదు. ఇస్మార్ట్ శంకర్ సీక్వెల్ గా వస్తున్న డబుల్ ఇస్మార్ట్ పై ఆడియెన్స్ లో ఎక్స్ పెక్టేషన్స్ ఉన్నాయి.

## "లగ్గం" షూటింగ్ పూర్తి

"ఇల్లు కట్టి చూడు పెళ్ళి చేసి చూడు" అన్నారు పెద్దలు "ఇల్లు



ఈఎమ్ఐ లో కొనుక్కొవచ్చు ముందు పెళ్ళి చేద్దాంరండి" అంటున్నారు దర్శకుడు రమేష్ చెప్పాల. సుభిషి ఎంటర్టైన్మెంట్స్ నిర్మాణంలో జనవరిలో లగ్గం మూవీని మొదలుపెట్టి శరవేగంగా నిన్నటితో లగ్గం టాకీ పార్ట్ పూర్తి అయ్యింది. ఈ సందర్భంగా దర్శకుడు రమేష్ చెప్పాల మాట్లాడుతూ – మన తెలుగు కల్చర్ తో జరిగే పెళ్ళిలలో ఉండే మజా, మర్యాదలు, ఆట, పాటలు ప్రతి ఒక్కరికీ వాళ్ళ లగ్గమో, బంధువుల లగ్గమో గుర్తొచ్చేలాచేస్తుంది. లగ్గం చిత్రంలో అంతర్లీనంగా మనసుకు హత్తుకునే భావోద్వేగాలు నిండి ఉన్నాయి. ఇది ప్రేమ కథ చిత్రం. రాజేంద్రప్రసాద్, ఎల్.బి. శ్రీరామ్, రోహిణి, రఘు బాబు నటన సినిమా చూసే ప్రేక్షకులని కట్టి పడేస్తుంది. అన్నారు. చరణ్ అర్జున్ ఈ సినిమా కోసం మంచి ట్యూన్స్ ఇచ్చారు. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫి అందిస్తున్నారు.

## ప్రభాస్ లేకుండా "సలార్ 2" షూటింగ్

రెబల్ స్టార్ ప్రభాస్ సలార్ 2 శౌర్యాంగపర్వ సినిమా సెట్స్ మీదకు వెళ్లేందుకు అంతా సిద్ధమవుతోంది.



ఈ నెల చివరలో సలార్ 2 రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. అయితే ఈ షెడ్యూల్ లో ప్రభాస్ పాల్గొనడం లేదు. ఆయన తన కల్కి 2898 ఎడి సినిమాను ప్రమోట్ చేసుకునేందుకు టైమ్ స్పెండ్ చేయనున్నారు. జూన్ 27న ఈ సినిమా రిలీజ్ ఉంది. కాబట్టి ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనేందుకు దాదాపు నెల రోజుల టైమ్ తీసుకున్నారట ప్రభాస్. జూలై షెడ్యూల్ లో సలార్ సెట్ లో ప్రభాస్ జాయిన్ కానున్నారు. సలార్ ఫస్ట్ పార్ట్ దాదాపు 700 కోట్ల రూపాయల కలెక్షన్స్ వసూళు చేసింది. దీంతో సెకండ్ పార్ట సలార్ 2 శౌర్యాంగ పర్వ మీద అంచనాలు భారీగా ఉన్నాయి. హెూంబలే ఫిలింస్ బ్యానర్ లో దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను రూపొందిస్తున్నాడు. వచ్చే ఏడాది ఇయర్ సలార్ 2 రిలీజ్ కు రానుంది.



## ఫీజు డబుల్ చేసిన సాయిపల్లవి

సినిమాను బట్టి రెమ్యునరేషన్ ఫిక్స్ చేస్తున్నారు హీరోయిన్స్. సినిమా బడ్జెట్ ను బట్టి, డేట్స్ ను బట్టి వారి ఫీజు డిమాండ్ ఉంటోంది. బాలీవుడ్ లో రూపొందుతున్న భారీ బడ్జెట్ మూవీ రామాయణంలో సీతగా సాయి పల్లవి నటిస్తోంది. ఈ సినిమాకు ఆమె తను రెగ్యులర్ గా తీసుకునే ఫీజుకు రెట్టింపు డిమాండ్ చేసిందట. డేట్స్ ఎక్కువ రోజులు ఇవ్వాల్సి ఉండటమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. నాలుగు కోట్ల వరకు రెమ్యునరేషన్ అందుకునే సాయి పల్లవి రామాయణంకు మాత్రం ఎనిమిది కోట్ల దాకా తీసుకుంటోందట. సీతగా సాయి పల్లవి బాగుంటుందని భావించిన మేకర్స్ ఆమెకు అడిగినంత ఇస్తున్నారు. రణ్ బీర్ కపూర్ శ్రీ రాముడిగా, యష్ రావణాసురుడి క్యారెక్టర్స్ లో నటిస్తున్న ఈ సినిమాను దర్శకుడు నితేశ్ తివారీ రూపొందిస్తున్నారు. ఇటీవలే రామాయణం సినిమా సెట్స్ మీదకు వెళ్లింది.

## చేబర్తి గ్రామంలో బిఆర్ఎస్ ప్రచారం

**మర్కూక్ మే 04(ప్రజాజ్యోతి )** మర్కుక్ మండలం చేబర్తి గ్రామంలో బిఆర్ఎస్ మెదక్ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకొని మెదక్ పార్లమెంట్ సభ్యునిగా ప్రశ్నించే గొంతుక గా పార్లమెంటుకు పంపించాలని మండల ఎంపీపీ పాండుగౌడ్ జెడ్పిటిసి మంగమ్మ రామచంద్రం వైస్ ఎంపీపీ మంద బాల్రెడ్డి అన్నారు. మండలంలో చేబర్తి గ్రామంలో బిఆర్ఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల కరపత్రాలను పంచుతూ ఇంటింటి ప్రచారం



నిర్వహించారు. అనంతరం ఉపాధి హామీ పథకం వద్ద ఉన్న గ్రామ ప్రజలకు కరపత్రాలు పంచుతూ ప్రచారం చేసి ఉన్నత చదువులు చదివిన కలెక్టర్ వెంకట్ రామ్ రెడ్డి పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నందున భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. చదువు విలువ తెలిసినోడు గెలిచిన వెంటనే మెదక్ జిల్లాలో నిరుద్యోగ యువతకు పివిఆర్ ట్రస్ట్ పేరుతో కోచింగ్ సెంటర్లు మరియు పట్టుదలతో చదువుతున్న వారికి ఉచిత విద్య వంటి అవకాశాలు కల్పిస్త అన్నటువంటి నాయకునికి ఈ ఎన్నికల్లో పట్టం కట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు మేకల కనకయ్య, వంటిమామిడి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బురి రామదాసు గౌడ్, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గ్యార మల్లేశం, చేబర్తి తాజా మాజీ సర్పంచ్ ఎర్రబాగు అశోక్, తాజా మాజీ ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ బబ్బూరి రాములు గౌడ్, రైతు సమన్వయ కమిటీ మాజీ అధ్యక్షుడు జాలని బల్ నరసయ్య, గ్రామ మాజీ వార్డ్ మెంబర్లు తోట ఆంజనేయులు, జయరాం, చాట్లపల్లి బాల నర్సయ్య, కొండ గాలేష్, బి ఆర్ఎస్ నాయకులు తోట గంగాధర్, తోట బాలకృష్ణ, శమ్మని వెంకటేష్, బబ్బురి జగదీష్ గౌడ్, శమ్మని భాస్కర్, గ్యార శ్రీశైలం, ర్యాకం కనకయ్య, శమ్మని రాజు, ర్యాకం అనిల్, బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధును గెలిపించండి..

**టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి..**
**గజ్వేల్ లో నీలం మధుకు మద్దతుగా ప్రచారం..**
**బైక్ ర్యాలీ,రోడ్ షో...**

**గజ్వేల్ మే 04(ప్రజాజ్యోతి )** మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి విజ్ఞప్తి చేశారు.గజ్వేల్ నియోజకవర్గ కేంద్రంలో శనివారం ఎంపీ అభ్యర్థి నీలం మధుకు మద్దతుగా జగ్గారెడ్డి,గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి ఆధ్వర్యంలో విస్తృత ప్రచారం నిర్వహించారు.గజ్వేల్ పట్టణంలోని ప్రముఖ కాలనీలు,ప్రధాన రహదారి,మల్లన్న సాగర్ నిర్వాసిత కాలనీల మీదుగా దాదాపు రెండు గంటలకు



పైగా రోడ్ షో నిర్వహించారు.ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడారు.కాంగ్రెస్ అగ్రనేత ప్రధానిని చేయడమే లక్ష్యమని అన్నారు.పేదల సంక్షేమానికి పాటుపడుతున్న కాంగ్రెస్ రాబోయే రోజుల్లో మరింతగా మేలు చేసే పథకాలను అమలు చేయనుందని తెలిపారు.పేదింటి బిడ్డ అయినా ఎంపీ అభ్యర్థిని నియోజకవర్గంలో అత్యధికంగా 25 వేల మెజారిటీతో గెలిపించాలని జగ్గారెడ్డి కోరారు.ఈ నియోజకవర్గ అభివృద్ధి పనులను తన వంతు బాధ్యత తీసుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు ఎలక్షన్ రెడ్డి,భూం రెడ్డి,చిట్టి దేవేందర్ రెడ్డి,ఆంక్ష రెడ్డి,గాడిపల్లి భాస్కర్,ఉమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు ప్రజా సమస్యలపై వార్తలు రాయాలి

- ప్రజల సమస్యల కోసం జర్నలిస్టులు ఎల్లప్పుడూ పని చేయాలి
- సమాజంలో సమస్యలపై గలమెత్తినప్పుడే గుర్తింపు లభిస్తుంది
- సమ సమాజ నిర్మాణం జర్నలిస్టులతోనే సాధ్యం
- డీజేఎఫ్ గౌరవ మరియు జాతీయ అధ్యక్షులు విశ్వనాథ రెడ్డి మానసాని కృష్ణారెడ్డి
- హుస్నాబాద్‌లో డీజేఎఫ్ నూతన ప్రెస్‌క్లబ్ ప్రారంభం

హుస్నాబాద్: డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక హుస్నాబాద్ లో నూతన ప్రెస్ క్లబ్ ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యాలయాన్ని డిజేఎఫ్ జాతీయ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ ప్రారంభించగా జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించారు. అనంతరం హుస్నాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వంశీకృష్ణ, ప్రధాన కార్యదర్శి దేవేందర్ మాట్లాడుతూ చిన్న-పెద్ద తారతమ్యంలేకుండా జర్నలిస్టులందరికి సముచిత స్థానం కల్పించే డిజేఎఫ్ ఆధ్వర్యంలోని ఈ ప్రెస్ క్లబ్ అందరికి ఆదర్శంగా నిలిచేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిదులుగా విచ్చేసిన






విశ్వనాథ్ మాట్లాడుతూ ఎటువంటి వార్త అయినా ఎటువంటి సమస్య అయినా ప్రెస్ క్లబ్ కి వస్తే అది అన్ని పత్రికలలో వచ్చేలా చేసి ఆ సమస్య పరిష్కారానికి ప్రెస్ క్లబ్ లు దోహద పడతాయన్నారు. ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు కృషి చేసిన వారందరికి పేరు పేరునా ఆయన అభినందనలు తెలియచేసారు . అనంతరం జాతీయ అధ్యక్షులు మానసాని కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతూ ప్రజా శ్రేయ-స్సుకు సంబంధించిన వార్తలు రాసినప్పుడే సమాజంలో జర్నలిస్టులకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. గత ప్రభుత్వాలు జర్నలిస్టులకు మొండి చేయి చూపించాయని ఇళ్ల స్థలాల విషయంలో కానీ మరియు ఆరోగ్య బీమా పథకంలో గానీ ఎలాంటి రాయితీ కలిగించకుండా మోసం చేశాయని అదే బాటలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా పనిచేస్తుందని ఇలా అయితే పరిపాలనకు కూడా కాంగ్రెస్ పార్టీకి కష్టమవుతుందని అన్నారు. విలేకరుల సమస్యలపై ఎప్పటికప్పుడు రాష్ట్రస్థాయిలో మంత్రివర్గంతో చర్చిస్తూ వినతి పత్రాలు ఇస్తున్నామని మన సమస్యలకు పరిష్కారం తొందరలో లభిస్తుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డి జె ఎఫ్ రాష్ట్ర పిఆర్ఓ సిద్దు ,రాష్ట్ర కార్యదర్శి ఎలిజాల రవి,జేపీఎఫ్ కో %-%కన్వీనర్ మరియు డిజేఎఫ్ సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ సింగరయ్య, డివిజన్ అధ్యక్షులు పరకాల వంశీకృష్ణ , ప్రధాన కార్యదర్శి దేవేందర్ నాయక్ ,ఉపాధ్యక్షులు గొర్ల విజయ్, గౌరవ సలహాదారు బోయిని రమేష్ కోశాధికారి నరేష్ సంయుక్త కార్యదర్శి బొద్దున శ్రీనివాస్ మీడియా పిఆర్ఓ అఖిల్, గుర్రాల శ్రీనివాస్, రాజేందర్, సందీప్ నాయక్, కార్యవర్గ సభ్యులు వికాస్ గౌడ్, మార్కా రమేష్, అరుణ్, శ్రీకాంత్, దిలీప్ కుమార్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# దేశ సంరక్షణ మోడీతోనే సాధ్యం

### లోక్సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్ల లక్ష్యం.. బిజెపి పనితీరుకు ప్రజలు పట్టంకడతారు
### మేధావుల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్

**ప్రతినిధి మెదక్ ప్రజాజ్యోతి :** లోక్ సభ ఎన్నికల్లో 400 కు పైగా సీట్ల లక్ష్యాన్ని బీజేపీ సాధించి తీరుతుందని కేంద్రంలో మూడోసారి తమ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దేశ ప్రజల స్థిర నిశ్చయంతో ఉన్నారని తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ పేర్కొన్నారు.దేశ సంరక్షణ కోసం నరేంద్ర మోడీని



మూడవసారి ప్రధానిగా చేయాలని తెలంగాణ మాజీ గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలో శనివారం నాడు మెదక్ మాయ గార్డెన్ లో విశేష్ సంపర్క్ అభియాన్ ఆధ్వర్యంలో మెదక్ పార్లమెంట్ నియోజకవర్గం మేధావులు ఆత్మీ సమ్మేళనం ను జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ అధ్యక్షతన ఏర్పాటు చేయగా మాజీ గవర్నర్ తమిళి సై సౌందర్య రాజన్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ దేశం సుభిక్షంగా సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలంటే భారతీయ జనతా పార్టీని బలపరుస్తూ పార్లమెంట్ అభ్యర్థి రఘునందన్ రావుకు కమలం పువ్వు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రపంచ వ్యాప్తంగా దేశాన్ని అగ్రస్థానంలో నిలిపిన గొప్ప వ్యక్తి మోడీ అన్నారు. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లను మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని ప్రచారం చేయడం విడ్డురంగా ఉందన్నారు.
కుల, మత ప్రసక్తి లేకుండా ఎలాంటి వివక్షకు తావులేని విధంగా మోడీ పనిచేస్తున్నార ని ప్రజలు కూడా దీనిని అర్థం చేసుకున్నారని అన్నారు. విపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో కూడా ఎలాంటి పసలేదని తాము పుదుచ్చేరి లో కూడా గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. దక్షిణాదిలోనూ బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రధాన మంత్రి ప్రజాదరణకు తిరుగులేదని, దక్షిణాదిలోనూ బీజేపీ సీట్లు కచ్చితంగా పెరుగుతాయని చెప్పారు. కేరళ, కర్ణాటక, తమిళనాడు,




తెలంగాణలో తాను పర్యటించానని, ఆయా చోట్ల వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉందని తెలిపారు. భారత సామాజిక వ్యవస్థలో రిజర్వేషన్లు అంతర్భాగమని, అవి యథాతథంగా కొనసాగుతాయని పేర్కొన్నారు. ఓటర్లతో బీజేపీ పటిష్ఠ బంధం కలిగి ఉందనే విషయం అందరికీ తెలిసిందేనని చెప్పారు. రిజర్వేషన్లు ఉన్నాయి. అలాగే ఉంటాయి అని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ కు భారతరత్న అవార్డు ఇచ్చింది ప్రధాని మోడీ అన్నారు. అలాగే గిరిజన మహిళను దేశ రాష్ట్రపతిగా చేసిన ఘనత ప్రధాని మోడీ దీనన్నారు.మేధావులు సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ అమర్నాథ్ రెడ్డి, నిజాంపేట జెడ్పిటిసి పంజాల విజయ్ కుమార్, అసెంబ్లీ కన్వీనర్ మధు, పట్టణ అధ్యక్షుడు నాయి ప్రసాద్, గడ్డం కాశీనాథ్,సంగారెడ్డి సిద్దిపేట జిల్లాల అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, సంగమేశ్వర్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి,సుభాష్ గౌడ్, సత్యనారాయణ,బెండు వీణ, జగదీష్ చంద్ర, పరిణిత, సత్యనారాయణ,శ్రీనివాస్,తదితర మేధావులు హాజరయ్యారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**మర్కూక్ మే 04(ప్రజాజ్యోతి )** సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో కోనమైన ఎల్లయ్య అనారోగ్యంతో మ-రణించగా విషయాన్ని తెలుసుకున్న ఎంపీపీ పాండు గౌడ్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో చెక్కలి రాములు, పోచగౌడ్,సుధాకర్,కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ వాళ్లు జూటా మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారు

**బిజెపి అభ్యర్థి మళ్ళీ వస్తున్నాడు. మరోసారి బుద్ధి చెప్పాలి**
**బిజెపి అదాని అంబానీలను పెంచి పోషించింది**
**మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట ప్రతినిధి ప్రజాజ్యోతి:** మెదక్ బిఆర్ఎస్ ఎంపి అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా, దుబ్బాకలో నిర్వహించిన రోడ్ షో లో పాల్గొన్నారు మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు, ఈ సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు మాట్లాడుతూ బిజెపి అభ్యర్థి మళ్ళీ వస్తున్నాడు.అని మరోసారి బుద్ధి చెప్పాలి అన్నారు.దుబ్బాక గడ్డ మీద కారు జోరు కొనసాగాలి అన్నారు.దుబ్బాక స్కూల్ లో కేసీఆర్ చదువుకున్నడు అని . ఇక్కడి ప్రజల కష్టం తెలుసన్నారు.డిల్లీలో బిజెపి, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ బీడీ కట్టలు పట్టల మీద పుర్రె గుర్తు పెడితే, బిజెపి బీడీ కట్టల మీద పన్నులు వేశారన్నారు.కేసీఆర్ మాత్రం బీడీ కార్మికులకు పింఛన్లు ఇచ్చారన్నారు.30 ఏళ్లు బీడీలు చేస్తేనే ఫించన్ ఇస్తామని నిబంధనలు పెట్టారన్నారు.కాంగ్రెస్ వాళ్లు జూటా మాటలు చెప్పి ప్రజలను మోసం చేశారని





విమర్శించారు.రుణమాఫీ , రైతు బంధు , రైతు బీమా , కల్యాణ లక్ష్మి 24 గంటల కరెంటు లేదన్నారు.రేవంత్ రెడ్డి కెసిఅర్ పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నాడు.అన్నారు అడ్డిమార్ గుడ్డి దెబ్బ ల రేవంత్ రెడ్డి సిఎం అయ్యాడు.అన్నారు . బిజెపి అదాని అంబానీలను పెంచి పోషించిందన్నారు . పేదలను మాత్రం మరిచిపోయింది.అన్నారు బిజెపి వాళ్లకు చెప్పుకోడానికి ఏం లేక చిత్ర పటాలు పంచుతున్నారు.అన్నారు.100 కోట్లతో సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చిన బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మెదక్ బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ 100 కోట్లతో ట్రస్టు ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేస్తానన్నారు. కలెక్టర్ గా ఇక్కడ పని చేశా, ఎంపీగా పోటీ చేస్తున్నానన్నారు. దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ దుబ్బాక ఉప ఎన్నికల్లో ఉచిత హామీలు ఇచ్చి మోసం చేసిన రఘునందన్ ను మరోసారి చిత్తుగా ఓడించాలన్నారు.మాజీ కలెక్టర్ గా విశేష పరిపాలనా అనుభవం ఉన్న మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామరెడ్డి కి ఘన విజయం అందించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో మాజీ టీఎస్ఎంఎస్ఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మెదక్ పార్లమెంటుపై కాంగ్రెస్ జెండా ఎగరాలి

– గెలుపునకు బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలి

– పార్లమెంటు శిక్షణ ఇంచార్జి, రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్

ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ సమక్షంలో పార్లమెంట్ ఎన్నికలపై సమీక్షా

**మెదక్ ప్రజాజ్యోతి :**
మెదక్ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా పట్టణంలోని వెంకటేశ్వరగార్డెన్స్ లో మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ సమక్షంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.



ముఖ్య అతిథిగా రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ హాజరై మాట్లాడారు. మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గెలిచిన మెదక్ పార్లమెంటు గడ్డపై తిరిగి కాంగ్రెస్ జెండాను ఎగరవేయాలని మెదక్ పార్లమెంటు బూత్ లెవెల్ శిక్షణ ఇంచార్జి, రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పిలుపునిచ్చారు. గత 70 ఏళ్లలో కాంగ్రెస్ చేసిన అభివృద్ధిని సంక్షేమాన్ని పథకాలను నాశనం చేసి దేశాన్ని దివాలా తీసిన బీజేపీ దుష్టపాలనను అంతమందించాలన్నారు. తెలంగాణకు బీజేపీ వ్యతిరేకం కాబట్టే విభజన హామీలను అమలు చేయడం లేదని మండిపడ్డారు. బయ్యారం ఉక్కు కర్మాగారం, రైల్వేశాఖకు సంబంధించి కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ తదితర హామీలపై ఊసెత్తని బీజేపీకి ఓటు అడిగే నైతిక అర్హత, హక్కు లేదన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన బీఆర్ఎస్ పార్టీని నామరూపాలు లేకుండా చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరుగ్యారెంటీ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు కష్టపడాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా ఉంది అని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పని చేసి నిరూపించాలి అని తెలిపారు. మెదక్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా ముందుకు సాగి, బీసీల ముద్దుబిడ్డ కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధును గెలుపునకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జీవన్ రావ్, బొజ్జ పవన్, ఉప్పల రాజేష్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, శంకర్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ చౌదరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హాఫీజొద్దిన్, కౌన్సిలర్లు లక్ష్మీనారాయణ గౌడ్, సమీవొద్దిన్, నాయకులు మధుసూదన్ రావు, దుర్గా ప్రసాద్, శ్రీధర్ యాదవ్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 7న కాంగ్రెస్ అగ్ర నేతలు ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి రాక ..

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు తరుపున ప్రచారానికి హాజరు

నర్సాపూర్ లో బహిరంగ సభ .. సభాస్థలిఏర్పాట్లను పరిశీలించిన నేతలు

లక్ష మెజారిటీతో నీలం మధు గెలుపు : మైనంపల్లి హనుమంతరావు

మెదక్ ప్రతినిధి ప్రజాజ్యోతి : కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలు ఈనెల 7న మెదక్ జిల్లా నర్సాపూర్ కు విచ్చేస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు తరుపున ప్రచారానికి ఆమె



వస్తున్నారు. దీంతో నర్సాపూర్ శివారులో నిర్వహిస్తున్న ప్రియాంక బహిరంగ సభ స్థలి ఏర్పాట్ల పనులను ఎంపీ అభ్యర్థి నీలం మధుతో కలిసి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడ జరుగుతున్న పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉదయం 11 గంటలకు ప్రియాంక గాంధీ సభలో పాల్గొంటారని మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. మెదక్ జిల్లాలోని నలుమూలల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలి రానున్నారని పేర్కొన్నారు. అలాగే ప్రియాంక గాంధీ సభను సక్సెస్ చేసేందుకు కార్యకర్తల%శీ%తా సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ ఏ ఒక్క ఎంపీ సీటును గెలుచుకోలేదని మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు స్పష్టం చేశారు. మెదక్ ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకుంటామని ఆ పార్టీ నాయకులు చెబుతున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎంపీ



అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ లక్ష ఓట్లతో విజయం సాధిస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ పార్లమెంటు ఎన్నికల తర్వాత టిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందని చెప్పారు. మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడైన మదన్ రెడ్డి పై హరీష్ రావు చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు. ఒకనాడు ఏమీ లేనటువంటి హరీష్ రావును అక్కున చేర్చుకున్న మదన్ రెడ్డి పై హరీష్ రావు మాట్లాడడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా మాట్లాడడం మానుకోవాలని హితవు పలికారు. మెదక్ డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, నర్సాపూర్ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీనివాస్ గౌడ్ , జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, హబీబ్ ఖాన్, బాబ్లు తదితరులు పాల్గొన్నారు.

## నీలం మధు గెలుపు కోసం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పనిచేయాలి

–మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్

**మర్కుక్,మే,04, (ప్రజాజ్యోతి )**
సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో మెదక్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు గెలుపుకోసం పాములపర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తమ వంతు కృషిగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తాండ



కనకయ్య గౌడ్ తెలియజేశారు.శనివారం ఎన్నికల ప్రచారం లో భాగంగా ఉపాధిహామి కులీలా దగ్గర కు వెళ్లి చేతి గుర్తుకు ఓటు వేసి నీలం మధు గెలుపుకోసం మీ వంతు సహాయం చేయాలి అని కోరడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు తప్పకుండా ఎన్నికల తరువాత నెరవేస్తాం అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో మర్కుక్ మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్,గ్రామ అధ్యక్షుడు క్రాంతి కుమార్,బీసీ సెల్ అధ్యక్షుడు వెంకటేష్ గౌడ్,ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,నాగరాజు,లక్ష్మణ్, మంగి కిషన్,కొండల్ రెడ్డి, మల్లేష్,మహేష్,స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడి ప్రీస్కూల్ వారోత్సవ సంబరాలు

**దౌల్తాబాద్ రాయపోల్ మే 4 ప్రజా జ్యోతి**
దౌల్తాబాద్ మండల పరిధిలోని తిరుమలపూర్ రైతు వేదికలో ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఘనంగా అంగన్వాడి ప్రీస్కూల్ వార్షికోత్సవ సంబరాలు నిర్వహించడం జరిగింది. కార్యక్రమాన్ని ముందుగా జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించడం జరిగింది.సిడిపివో చంద్రకళ మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి సెంటరు పరిధిలో ప్రతి సంవత్సరం చివరన అంగన్వాడి పిల్లల ఆట, పాట కథలు, అభ్యాసన మరియు శారీరక, మానసిక పెరుగుదల అంచనా, మరియు నైపుణ్యతలను వెలికి తీయడానికి ప్రీస్కూల్ అన్యువల్ డే నిర్వహించడం జరుగుతుంది.



ఈ కార్యక్రమంలో భాగంగా గ్రాడ్యుయేషన్ డే మరియు పిల్లలకు అభివృద్ధి పరిశీలన కార్డులు తల్లిదండ్రుల ఆధ్వర్యంలో అందించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో పోషణ అభియాన్ బ్లాక్ కో–ఆర్డినేటర్ శ్యాంసన్, సెక్టార్ సూపర్వైజర్లు అనురాధ, విజయలక్ష్మి, గిరిజ, రాజేశ్వరి, రేణుక, స్వరూప, మరియు ప్రాజెక్టు అంగన్వాడి టీచర్లు, ఆశాలు, లబ్ధిదారులు పిల్లలు కిశోర బాలికలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# పట్టుకున్న ఇసుక ఫలహారమా? పంచిపెట్టడానికి



మహబూబ్ నగర్ మే 4 ( ప్రజా జ్యోతి బ్యూరో ) పలు సందర్భాలలో అక్రమంగా తరలిస్తున్న ఇసుకను రెవెన్యూ అధికారులు సీజ్ చేయగా అట్టి పట్టుకున్న ఇసుక ఫలహారంలా పంచి పెడుతున్నారు. మహబూబ్ నగర్ బస్టాండ్ లోని నిర్మాణ పనులకుగాను జడ్చర్ల మండల కార్యాలయంలో సీజ్ చేసిన ఇసుక మహబూబ్ నగర్ కు తరలిస్తున్నారు. స్థానిక జడ్చర్ల మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో సీజ్ చేసి నిల్వ ఉంచిన ఇసుకను జిల్లాకేంద్రంలోని బస్టాండ్ లో దుకాణాల నిర్మాణపనులకు అని జడ్చర్ల నుండి మహబూబ్ నగర్ కి ఇసుకను తరలిస్తున్నారు. అంటే మహబూబ్ నగర్ మండల పరిధిలో ఇసుకనే లేదా దొరకడం లేదా అని ఈ ప్రాంత ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇక్కడ జడ్చర్ల లో ఉన్న ఇండ్ల నిర్మాణానికి యజమానులు వేలకువేల రూపాయలు వెచ్చించి ఇసుక మాఫియా బ్యాక్ డ్రాప్ వున్న వ్యాపారుల నుంచి భారత్ బెంజ్ లారీ ఇసుకను 38 వేల రూపాయల నుంచి 40 వేల రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నారు. ఆయినా కొంత మంది కోనుగోలు చేయడానికి ఎదురు చూస్తున్న వారికి ఇసుక దొరకడం లేదు. ఇసుక కొరత వల్ల ఇంటి నిర్మాణం పనులు ఎక్కడికక్కడే ఆగిపోయాయని మేస్త్రి పనులు చేస్తున్న లేబర్ కుడా ఉపాధి దొరకని పరిస్థితులు ఏర్పడ్డాయి. సందట్లో సారి మీయా అంటూ ఎన్నికల సందడి లో జిల్లా అధికార యంత్రాంగం, రాజకీయ నాయకులు మరియు ప్రజలు ఉంటే, అక్రమ ఇసుక రవాణాకు సహకరిస్తున్న అధికారులు మాత్రం యదేచ్ఛగా ఇసుక రవాణా పనులలో బిజీ గా ఉన్నారు. ఈ విషయము పై స్థానిక తహసీల్దార్ ని వివరణ కోరగా తరలిస్తున్న ఇసుకను జిల్లా కలెక్టర్, మైనింగ్ శాఖ అధికారుల ఆదేశాల మేరకు మహబూబ్ నగర్ బస్టాండ్ లో దుకాణాల నిర్మాణ పనులకు వినియోగిస్తున్నట్టు తెలిపారు. ఇసుక కేటాయింపులో కొసమెరుపు ఏమంటే మార్కెట్లో మార్కెట్లో ట్రాక్టర్ 5000 నుండి 6000 అమ్ముడు అయ్యే ఇసుకను ఆర్టీసీ దుకాణాల నిర్మాణ గుత్తేదారుకు కేవలం రూ.750 రూపాయలు తక్కువ ధరకే అప్పనంగా అప్పగించి గుత్తేదారుపై వాత్సల్యతను ప్రదర్శించారు. స్థానికంగా ఇసుక కొరతతో ప్రభుత్వ, ప్రైవేటు నిర్మాణ పనులు ఆగిపోయినను పట్టించుకోని అధికారులు ఇక్కడ మాత్రం ముందుగా 70ట్రాక్టర్లు 210 క్యూబిక్ మీటర్లకు సమానమైన ఇసుకను గుత్తేదారుకు కేవలం రూ.50,500 రూపాయలు డిడి చెల్లిస్తేనే అప్పగించారు. నిజానికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం అయినా ఈ ఇసుకకు దాదాపు రెండు లక్షల మేర చెల్లించాలి. అధికారులు చెప్పినట్టుగా ట్రాక్టర్లు కు మూడు క్యూబిక్ మీటర్ల ఇసుక తరలిస్తున్నామని చెబుతున్నప్పటికీ వాస్తవికంగా ప్రతి ట్రాక్టర్లో ఓవర్ లోడుతో లోడు నింపుకొని దాదాపు నాల్గు క్యూబిక్ మీటర్ల ఇసుక తరలిస్తున్నారు. ఒకవేళ ట్రాక్టర్లో మూడు క్యూబిక్ మీటర్ల తరలించిన 750 రూపాయలు అంటే క్యూబిక్ మీటర్ కు 250 రూపాయలకే ఎక్కడ అందుబాటులో ఉందో చెప్పాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. ప్రభుత్వ దరల ప్రకారం అయిన దాదాపు 2900 ఉంటుందని, మరి 750 కి పోను మిగతా డబ్బులు ఎవరి జేబులోకి వెళ్తున్నాయని జడ్చర్ల జనం ప్రశ్నిస్తున్నారు. ఇలా అనుమతి పత్రం పేరుతో తరలించిన వాహనాలకు కొన్నింటికి నంబర్ ప్లేట్లు కూడా లేకపోవడం గమనార్హం. పక్కదారి పట్టిన వైనం జడ్చర్ల ఎమ్మార్వో కార్యాలయం నుండి మహబూబ్ నగర్ బస్టాండ్ కి వెళ్లాలంటే ప్రధాన రహదారి గుండా వెళ్ళాలి కానీ సదరు గుత్తేదారైన విష్ణువర్ధన్ రెడ్డి మనుషులు ట్రాక్టర్ లను దారిమళ్లించి జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో నిర్మాణంలో ఉన్న పలు ప్లాట్ల వద్ద రూ 6000 చొప్పున అమ్ముతున్నారని విశ్వసనీయ సమాచారం. కేవలం శుక్రవారం నాడే అధికారుల లెక్కల ప్రకారం 30 ట్రాక్టర్లు తరలించామని చెప్తున్నారు కానీ అనధికారికంగా శుక్రవారం నాడు 100 ట్రాక్టర్లు తరలించారని ప్రత్యక్ష సాక్షులు, పట్టణ ప్రజలు చెబుతున్నారు. ఇంటి నిర్మాణాలకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తామని చెబుతున్న నేటి వరకు జడ్చర్లలో ఏ ఒక్క ఇంటి నిర్మాణదారుకు, ప్రభుత్వ పనులు చేస్తున్న గుత్తే దారులకు సరఫరా చేసింది లేదని జడ్చర్ల జనం పెదవి విరుస్తున్నారు. ఇదిలా ఉండగా ఈ విషయమై జిల్లా కలెక్టర్ రవి నాయక్, జడ్చర్ల తాసిల్దార్ కు, మైనింగ్ షాఖ అధికారులకు, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి, గత రెండు రోజులుగా చరవాణుల ద్వారా ఫిర్యాదులు చేస్తున్న చర్యలు చేపట్టడం లేదని ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రతిపక్షాల నాయకులు ఆరోపిస్తున్నారు. కొద్దిరోజులు క్రితం మహబూబ్ నగర్ లోని ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణపనులకు అని, అనుమతుల పేరిట జడ్చర్ల నియోజకవర్గంలోని మిడ్జిల్ మండలం అయ్యవారిపల్లిలో సీజ్ చేసిన ఇసుకను దాదాపుగా 500 టిప్పర్ ఇసుకను అక్రమంగా తరలించి పట్టణంతోపాటు, వెరికో పార్మా తోపాటు వివిద కంపెనీలకు, జిల్లా కేంద్రంలోని గృహ నిర్మాణదారులకు అధిక దరలకు గుత్తేదారులు అమ–ృకుని సొమ్ము చేసుకున్నారు. ఇందులో అధికారులకు, నాయకులకూ, మీడియా ప్రతినిధులకు కూడా వాటాలు ముడుతున్నాయనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ దర అయినా కనీసం క్యూబిక్ మీటర్ కు రూ 650 రూపాయలు తగ్గదని క్యూబిక్ మీటర్ కి 250 రూపాయలకే గల మతలబేందో బయట పెట్టాలని జనం డిమాండ్ చేస్తున్నారు. అన్లోడింగ్ పాయింట్ వద్ద 30 ట్రాక్టర్ల ఇసుకే జిల్లా కేంద్రంలోని బస్టాండ్ లో నిర్మాణం జరుగుతున్న దుకాణాల సముదాయాల వద్ద అన్లోడింగ్ పాయింట్ కు వెళితే అక్కడ 30 ట్రాక్టర్ల ఇసుకే వుందని అక్కడికి వెళ్ళి గమనించిన వారు చెబుతున్నారు. దీనిపై ఉన్నత స్థాయి అధికారులు తక్షణమే స్పందించి ఇసుకను ఫలహారంలో పంచి పెడుతున్న వారిపై తగిన చర్యలు చేపట్టాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# సీఎం సభాస్థలని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ

అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) మే 04: జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండల కేంద్రంలో ఆదివారం నాడు జరగనున్న సీఎం సభ ప్రాంగణాన్ని గద్వాల జిల్లా కలెక్టర్ బి ఎం, సంతోష్,జిల్లా ఎస్పీ రితిరాజ్ శనివారం పరిశీలించారు. సభాస్థలం దగ్గర భద్రత ఏర్పాట్లు,సౌకర్యాలు ఏ విధంగా ఉన్నాయనేది తనిఖీ చేశారు.లక్షలాది ప్రజలు తరలివచ్చే జనాలకు ఎక్కడ కూడా ఇబ్బందులు తలెత్తకుండా భద్రతా విషయంలో ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేపట్టాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ పోలీస్ సిబ్బందికి సూచించారు.ఆనంతరం బందోబస్తు పరంగా చేయవలసిన ఏర్పాట్ల గురించి అధికారులకు పలు సూచనలు తెలియజేశారు.



## టేకులపల్లి గ్రామంలో భూమి తగాదాలతో

# సయ్యద్ సిరాజ్ ప్రాణం కోల్పోయాడు



మే 4 ( ప్రజా జ్యోతి) మోమిన్ పేట్ నిన్న సాయంత్రం టేకులపల్లి గ్రామంలో జరిగిన మర్డర్ కేసు నిందితున్ని ఈరోజు అరెస్ట్ చేసి కోర్ట్ లో హాజరుపరచనైనది. చనిపోయిన వ్యక్తి పేరు: సయ్యద్ సిరాజ్ ,వయసు 50 సంవత్సరాలు నివాసము హైమత్ నగర్ హైదరాబాద్ నిందితుని వివరాలు : లిసయ్యద్ అస్గర్ అలీ, వయసు 65 సంవత్సరాలు, నివాసం టేకులపల్లి గ్రామంకేసు వివరాలు నిందితుడు మరియు మరణించిన వ్యక్తి ఇద్దరు కూడా పాలివాళ్లు అయితే చంపిన వ్యక్తి అతని పేరు మీద 15 ఎకరాల వ్యవసాయ పొలం కలదు అయితే ఈ పొలము వారి యొక్క పాలివాళ్ల నుండి ఇంకా 20 సంవత్సరాలు నుండి కొనుక్కున్నాడు అయితే వీరి మధ్య ,మీరు కుటుంబం మధ్య భూ వివాదం ఉండడం వల్ల సయ్యద్ సిరాజ్ అహ్మద్ అనే వ్యక్తి నిన్న తన యొక్క భూమిలో వాటా ఉంది అని చెప్పి అస్గర్ వెళ్తే గొడవ పడడం వల్ల అస్గర్ అలీ, సయ్యద్ సిరాజ్అహ్మద్ అనే వ్యక్తిని చంపినచో ఇంకా ఎవరు కూడా అడ్డంకి ఉ ఒడరని నెపంతో అక్కడ ఉన్నటువంటి కర్రచే తలపై కొట్టడం వల్ల వల్ల రక్త గాయాలయి చనిపోవడం జరిగింది.ఇట్లు ఆర్కపల్లి ఆంజనేయులు, సీఐ, మోమిన్ పేట్.

# బషీరాబాద్ మండలంలో జోరుగా ఇంటింటికి కాంగ్రెస్ ప్రచారం



బషీరాబాద్ మే 4 ప్రజా జ్యోతి పార్లమెంట్ ఎలక్షన్ రోజు రోజుకు దినాలు దగ్గర పడుతున్నందున,చేవెళ్ల ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి బారి మెజార్టీతో గెలిపించాలని, బషీరాబాద్ మండలంలో పలు గ్రామాలలో, జీవన్గి, నవల్గా, దామర్ చెడ్, గంగ్వార్, కోర్విచేడ్, ఎక్మాయి, కొత్లాపూర్, మర్పల్లి, కుపన్ కొట్, మైల్వార్, బాబు నాయక్ తండ, నీళ్లపల్లి, పలు గ్రామాలలో తండాలలో, బషీరాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వెంకటేష్ మహారాజ్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు రోహిత్ మహారాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నరసింహులు గౌడ్, సత్యనారాయణ రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ కరపత్రాలు, కండవాలు, టోపీలు పెట్టుకొని,ఉదయం ఇంటింటికి తిరుగుతూ, ఫుల్ జోష్ తో, కిరణ్ షాప్, హెూటల్ దగ్గర, ఎక్కడ ప్రజలు ఉంటే అక్కడికి వెళ్లి ఆరు గ్యారెంటీల పథకాల, కరపత్రాలను ప్రజలకు చూయిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను మహిళలకు బస్సు ప్రయాణం గురించి, గ్యాస్ సిలిండర్ 500 కే ఇస్తున్నాడని చెప్పడం, 200 యూనిట్ కరెంటు ఫ్రీ ఇవ్వడం, ఆగస్టు 15 తారీకు నాడు రెండు లక్షల రుణమాఫీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయడం జరుగుతుందని, ప్రజలకు ప్రచారంలో వివరించి చెప్పడం జరుగుతుంది, ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎలక్షన్ ఈవీఎం మిషిన్ లో మూడవ నెంబర్ హస్తం గుర్తు గడ్డం రంజిత్ రెడ్డి కి ఓటు వేసి బారి మెజార్టీతో గెలిపించాలని, కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అయితే, రాష్ట్రం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటేపట్టణాలు, గ్రామాలు తండాలు, అభివృద్ధి చేసుకోవడానికి నిధులు ఎక్కువగా వస్తాయని,కార్యకర్తలు ప్రజలకు చెప్పడం జరుగుతుంది.

# పిల్లలు పుట్టలేదని భార్యను హత్య చేసిన భర్త

## – వివరాలు వెల్లడించిన డిఎస్పి బాలకృష్ణ రెడ్డి




తాండూర్ మే 4 ప్రజా జ్యోతి:- తాండూర్ మండలం చంద్రమంచ గ్రామ శివారులోని కాగ్న నదిలో అనుమాన స్పందనంగా మృతి చెంది పడి ఉన్న మహిళా శవాన్ని కరణ్ కోట్ పోలీసులు గుర్తించారు. శనివారం తాండూర్ డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి, సిఐ అశోక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డి.ఎస్.పి మాట్లాడుతూ తాండూరు మండలం చంద్రవంచ గ్రామానికి చెందిన బోయిని లక్ష్మప్ప తండ్రి శివప్ప కు బోయిని అనితతో గత 14 సంవత్సరాల కిందట వివాహం జరిగిందని వెల్లడించారు. భార్యాభర్తలు సంసార జీవితంలో బాగానే ఉన్నప్పటికీ సంతానం కలగకటం లేదనే సాకుతో మృతురాలి భర్త అయినా లక్ష్మప్ప తన భార్య అనితను గత నాలుగు సంవత్సరాల నుండి వేధించడం రోజు మద్యం సేవించి మానసికంగా శారీరకంగా చిత్రహింసలు పెట్టేవాడని కర్ణాటక రాష్ట్రం చించోలి తాలూకా కల్బురిగి జిల్లా జెట్టూరు గ్రామ వాసి అయినా మృతురాలు తండ్రి నైకోటి తుల్జప్ప పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టగా పోలీసులకు అసలు విషయం వెలుగులోకి తెచ్చినట్లు చెప్పారు. ఇదే విషయంలో మృతురాలి భర్త నేరస్తుడు అయినా లక్ష్మప్ప తన బంధువు రాములు కు కొన్ని రోజుల క్రితం ఫోన్ చేసి రెండవ పెళ్ళి చేసుకునేందుకు అడ్డుగా ఉందని ఎలాగైనా అనితను చంపేస్తానని నా మాట వినట్లేదని చెప్పడంతో పాటు తదుపరి ఎన్ని డబ్బులు ఖర్చు చేసైన కేసు నుండి తప్పించుకుంటా అనే విదంగా మాట్లాడినట్లు విచారణలో వెల్లడైందని డి.ఎస్.పి వివరించారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నేరస్తుడిని అదుపులోకి తీసుకుని విచారించగా హతీష్ ఇది తానేనని ఒప్పుకున్నట్లు పోలీసులు చెప్పారు. ఈ సమావేశంలో ఎస్ఐ విఠల్ రెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# జోరుగా సాగుతున్న కాంగ్రెస్ ప్రచారం



దోమ మే 4 (ప్రజా జ్యోతి) : పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న తరుణంలో మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గడప గడప కు తిరిగి కరపత్రాలను అందజేస్తూ కాంగ్రెస్ మేనిఫెస్టో ను వివరిస్తూ చేవెళ్ళ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి ని చెయ్యి గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.రాష్ట్రం లో బిఆర్ఎస్ ను ఎలా గద్దె దించారో అలాగే కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించి కేంద్రం లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావలన్నారు.అప్పుడే పేద ప్రజలకు సంక్షేమ పదకాలు అందుతాయన్నారు. ఈ ప్రచార కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్తపేట ఆనంద్, కాంగ్రెస్ నాయకులు గోపాల్,రాఘవేందర్ రెడ్డి, చంద్రకాంత్, సర్దార్, రాంచంద్రయ్య, రాఘవేందర్, సత్యం, సండి క్రిష్ణయ్య, తజ్జు, ఇస్నయ్య, శంకర్, వడ్డె సారంగి, వెంకటయ్య, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కాసాని గెలుపు చేవెళ్ల అభివృద్ధికి మలుపు

- మాజీ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్



యాలాల్ మే 4 ప్రజా జ్యోతి చేవెళ్ల బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపే లక్ష్యంగా మాజీ ఎంపీపీ అనంతయ్య ముదిరాజ్ నాయకులతో కలిసి దేవనూరు గ్రామంలో శనివారం విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ కుట్రలు తెలిసిన మనకు బీఆర్ఎస్ శ్రీరామరక్ష అన్న విషయం ఇప్పుడు తెలంగాణ ప్రజలు గుర్తిస్తున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నీళ్ల నిధులు నియామకాలకు ఎలాంటి లోటు లేకుండా ప్రభుత్వం సాఫీగా సాగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఓవైపు నీటి కష్టాలు మరోవైపు కరెంట్ కష్టాలు ప్రజలు వెంటాడుతున్నాయన్నారు. కేసీఆర్ హయాంలో 24 విద్యుత్ వస్తుండేదన్నారు. ఇప్పుడు గంటలో పది సార్లు కట్ అవడం కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలనకు అద్దం పడుతుందన్నారు.అప్పుడు రైతులకు అండగా బీఆర్ఎస్ ప్రభుత్వం నిలిచిందన్నారు. ఇప్పుడు రైతులకు నోటీసులు ఇస్తూ రైతు కంటకంగా ఈ ప్రభుత్వం మారిందన్నారు. మనకు అన్యాయం చేసినోళ్లకు బుద్ధి చెబుదామన్నారు. మన ప్రాంతం ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు ఓటు వేసి భారీ మెజార్టీ అందించాలన్నారు. నెంబర్ వన్ మీద ఓటు వేద్దాం కాసాని జ్ఞానేశ్వర్ను పార్లమెంటుకు పంపిద్దామన్నారు. బిజెపి కాంగ్రెస్ మాటలన్నీ రాజకీయాలు ఎవరు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ వెంకటయ్య కోస్గి వెంకటయ్య గౌడ్ మెట్లీ కృష్ణ మల్లేశం కృష్ణ నవీన్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

దుర్గం చెరువులో ఇంటింటి ప్రచారం చేస్తున్న

# గ్రామ మాజీ సర్పంచ్ పట్లోళ్ల హరి శంకర్



మే 4 ( ప్రజా జ్యోతి) మోమిన్ పేట్ సపూరిత కాంగ్రెస్ కు ఓటుతో తగిన బుద్ధి చెబుదా 6 గ్యారంటీలని మోసపూరిత హామీలు ఇచ్చి అమలు చేయని కాంగ్రెస్ కు ఓటుతో తగిన బుద్ధి చెబుదామని దుర్గం చెరువు గ్రామస్తులు ప్రచారం చేస్తూ చెప్పడం జరిగింది మండలం లోని దుర్గం చెరువు గ్రామం లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం లో భాగంగ గ్రామ-సర్పంచ్ హరిశంకర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ గ్యారెంటీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందన్నారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీల అమలు పక్కన పెట్టి కాలయాపన చేస్తూ దేవుళ్ళ మీద ఒట్లు వేస్తూ ఓట్లు అడుగుతున్నారని దుయ్యబట్టారు . గ్రామాలకు వచ్చే కాంగ్రెస్ నాయకులను రుణమాఫి పై రైతులు నిలదీయాలని తెలిపారు. మోసపూరిత కాంగ్రెస్ కు ఓటుతో తగిన బుద్ధి చెబుదామన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని భారీ మెజారిటీతోగెలిపించాలని చెప్పడం జరిగింది పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వైష్ణవి షోరూమ్‌కు చెందిన

# మీడియం గూడ్స్ వాహనానికి మంటలు



పరిగి, మే 04: (ప్రజా జ్యోతి) మీడియం గూడ్స్ వాహనానికి మంటలు అంటుకున్న ఘటన శనివారం చెన్గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. చెన్గోముల్ ఎస్ఐ యస్. మధుసూదన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తాండూర్ వైష్ణవి షోరూమ్ నుండి మీడియం గూడ్స్ వాహనం రెండు హోండా షైన్, రెండు యునికాన్ వాహనాలను కొండాపూర్, గచ్చిబౌలి వైష్ణవి షోరూమ్ కి తీసుకుని వెళ్ళే క్రమంలో మన్నెగూడ సమీపంలో వాహనం లోని వెనకా భాగంలో మంటలు చెలరేగడంతో అగ్ని మాపక సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు. దీనితో పెద్ద ప్రమాదం తప్పి ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదం ఎండల వలన అధిక వేడి కారణం కావచ్చు అని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# హోమ్ ఓటింగ్‌లో సక్సెస్

- 40 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు వెల్లడి
- నేటి నుంచి ఈవీఎంల పనితీరుపై విచారణ
- సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో ఎం శ్రీనివాసరావు వెల్లడి





తాండూర్ మే 4 ప్రజా జ్యోతి తాండూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో హోమ్ ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న వృద్ధులు వికలాంగులు 41 ఓటర్లలో 40 మంది ఓటు హక్కును వినియోగించుకున్నట్లు అధికారులు వెల్లడించారు. ఈనెల 13న జరగనున్న లోక్ సభ ఎన్నికల కోసం 4 రూట్ల ద్వారా హోమ్ ఓటింగ్ పూర్తి చేయడం జరిగిందన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పార్లమెంటు ఎన్నికలలో ఫారం 12-(డి ) ద్వారా దరఖాస్తు చేసుకున్న వయోవృద్ధులు(16) మంది కాగా దివ్యాంగులు (25)కి ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకునే వెసులుబాటు కల్పించడని చెప్పారు. మొత్తం 41 ఓటర్లకు గాను 40 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని చెప్పారు. పెద్దేముల్ మండలానికి చెందిన వయోవృద్ధుల జాబితాలో నమోదు చేసుకున్న ఓటరు వారం రోజుల క్రితం మృతి చెందినట్లు తెలిపారు . నాలుగు రూట్ల ద్వారా వీరికి ఓటింగ్ వసతి కల్పించడమైనదని చెప్పారు. అలాగే నేటినుండి ఈవీఎం యంత్రాలను స్థానికంగా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ సెయింట్ మార్క్ ఇంటర్నేషనల్ స్కూల్ తాండూరులో పరిశీలించడం జరుగుతుందన్నారు. పార్లమెంటు ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల ఏజెంట్ల సమక్షంలో కమిషనింగ్ చేసి ఎన్నికలకు ఈవీఎం యంత్రాలను సిద్ధం చేయడం జరుగుతుందని వెల్లడించారు.

సీయోను కొండపైన రేపు దేవుని సంతోషపరిచే

# పాటలు దైవ సేవకుల ధర మంచి వర్తమానాలు ఉంటాయి



మే 4 (ప్రజా జ్యోతి) రేపు రేపుఅనగ ఆదివారం పది గంటల నుండి ఏన్నారం వారిచే బుర్ర కథ పెట్టిస్తున్న వారు ధనుగారి రాజు తండ్రి రామయ్య మైహిమ పోటో స్టూడియో అదేవిధముగా మూడురోజులు జరుగుతున్న ప్రేర్ మీటింగ్ లకు వీడియో , పోటోలు అన్ని కూడ తీస్తున్నేవారు మహిమ పోటో స్టూడియో రాజు అందరు కూడ రేపు బుర్ర కథ వినుటకు మె-త్తము రాత్రి సీయోను కొండపైన ఉంటుటకు సిద్ధము అయి రగలరని తెలియ జెస్తున్నారు తెలంగాణ ప్రాంతాల నుంచి అనేక గ్రామాల నుంచి ఎంకేపల్లి సీయోను కొండ దగ్గరికి వేలాది జనాలు రావడం జరుగుతుంది అన్నారు రోగులకు స్వస్థత కలుగుతుందని వారు చెప్పడం జరిగింది కులమత బేధాలు లేకుండా అందరూ వస్తున్నారని గ్రామస్తులు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు వివిధ గ్రామాల నుండి వస్తారని ఎన్నికపల్లి గ్రామస్తులు చెప్పడం జరిగింది రాబోయేరోజుల్లో ఇక్కడ అద్భుతాలు జరుగుతాయని గ్రామస్తులు చెప్పారు

## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్న పోలీసులు




కొడంగల్ మే 4 ప్రజా జ్యోతి న్యూస్ :: పార్లమెంటు ఎన్నికల్లో భాగంగా పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రారంభమైంది ఎన్నికల విధుల్లో భాగస్వాములయ్యే పోలీసులు శనివారం పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. కొడంగల్ పురపాలిక కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొడంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ రెడ్డి , ఎస్సై భరత్ రెడ్డి , మరియు పోలీసు సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.. అనంతరం సీఐ శ్రీధర్ రెడ్డి ఎస్ఐ భరత్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిస్తూ తీవ్రస్థాయిలో ఎండలు ఉండడం వలన తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని ప్రజలకు సూచించారు.

## కొడంగల్ బస్టాండ్‌ను పరిశీలించిన టిఎస్ఆర్టిసి అధికారులు



కొడంగల్ మే 4 ప్రజా జ్యోతి న్యూస్ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గ కేంద్రం కోడంగల్ లో టి ఎస్ ఆర్ టి సి బస్టాండ్ అభివృద్ధిలో భాగంగా టి ఎస్ ఆర్ టి సి హైదరాబాద్ జోన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పురుషోత్తం నాయక్ ఆదేశాల మే- రకు సివిల్ ఇంజనీర్లు శ్రీనివాసరావు , రమణమూర్తి , బిఆర్ సింగ్ బస్టాండ్ ను తనిఖీ చేసి బస్టాండ్ పరిసర ప్రాంతం కలియ తిరుగుతూ పరిశీలించారు. ప్రయాణికుల సౌకర్యార్థం నూతన మరుగుదొడ్ల నిర్మాణం , వెయిటింగ్ హాల్స్ , కొత్తగా ప్లాట్ ఫామ్ లు తదితర వసతుల నిర్మాణాలు చేపట్టనున్నట్లు తెలిపారు . కార్యక్రమంలో టి ఎస్ ఆర్ టి సి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మండుటెండల్లో ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్

## ప్రజలతో మమేకమై పాల్గొన్న రామ్మోహన్ రెడ్డి



**పరిగి, మే 04: (ప్రజా జ్యోతి)** పరిగి పట్టణంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంగా డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి అలాగే ఎమ్మెల్యే సతీమణి ఉమారామ్మోహన్ రెడ్డి పట్టణంలో శనివారం ప్రచారం నిర్వహించడం జరిగింది. హస్తము గుర్తుకు ఓటు వేసి ఎంపీ రంజిత్ రెడ్డి గెలుపుకై కృషి చెయ్యాలని కోరారు. ఈ మండుటెండల్లో రామ్మోహన్ రెడ్డి అలాగే ఎమ్మెల్యే సతీమణి ఉమా రామ్మోహన్ రెడ్డి ఉ త్సాహంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

– బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు శ్రీశైల్ రెడ్డి





**బషీరాబాద్ మే 4 ప్రజా జ్యోతి** పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శనివారం రోజు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు, శ్రీశైల్ రెడ్డి, ఏకాంబిరి దేవాలయంలో ప్రత్యేక పూజలు పురస్కరించుకొని,ఎక్మాయి,మైల్వార్ పలు గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం చేస్తూ, చేవెళ్ల బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని శ్రీశైలల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరు చెప్పి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకోవడం జరిగింది, కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా ఒక లక్ష తులం బంగారం అని ఇంతవరకు ఏ ఒక్క కుటుంబానికి ఇవ్వలేకపోయారు ప్రజలను మోసం చేశారు, రైతు కూలీలకు రూపాయలు 12000 అన్నారుఎక్కడైనా ఇస్తున్నారా, మహిళలకు 2500 రూపాయలు అన్నారు, రైతులకు డిసెంబర్ 9 తారీఖు నాడే 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నాడు, చేయలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలను అయోమయం చేస్తున్నాడని పేర్కొన్నారు, బిజెపి వారు మతం పేరు చెప్పి ఓట్లు వేయించుకోవాలని,చూస్తున్నారు, వారు కేంద్రంలో 10 సంవత్సరాలు ఉండి తెలంగాణకు ఏం అభివృద్ధి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు పటేల్, డైరెక్టర్ అశోక్ గౌతం, హనుమంత్ రెడ్డి, అనంతయ్య, మాజీ సర్పంచ్ సువర్ణ ముకుంద్, మాధవరెడ్డి, బిర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రంగాపూర్‌లో బిఆర్ఎస్ ఖాళి..!

– సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**నందిగామ, మే 04(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని రంగాపూర్ గ్రామంలో ఇక పక్ష నిర్ణయం సర్పంచ్ తో సహా గ్రామంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆద్వర్యంలో రంగాపూర్ సర్పంచ్ ఏనుగొండ రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగా నరసింహ, మల్లేష్, చంద్రశేఖర్, కల్వకోల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

– భక్తులకు అన్నదానం



**నందిగామ, మే 05(ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామ స్మరణ మార్మోగింది. అనంతరం దేవాలయానికి వచ్చిన భక్తులకు దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతి శర్మ, రాఘవేంద్ర చార్య అర్చకులు కృష్ణ, ప్రమోద్, సునీల్ పంతులు భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. పట్టణానికి చెందిన అశోక్ అనే భక్తుడు తన కుమారుని జన్మదినం సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి 1500 రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారికి పూలమాలతో సన్మానం చేశారు. దేవాలయ అభివృద్ధికి, అన్నదాన కార్యక్రమానికి సహకరిస్తున్న దాతలకు దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పులిమామిడి శ్రీశైలం గౌడ్, ఎల్. కుమార్ గౌడ్, అన్నారం రఘు గౌడ్, రఘునందన్ రెడ్డి, సుప్ప నర్సింలు, క్యాసెట్ శ్రీనివాస్, లక్ష్మణ్, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మికాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకర్ గౌడ్, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గోపినగర్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

జగదీశ్వర్ గౌడ్, అందెల కుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి,మే04 (ప్రజాజ్యోతి):** చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ ఎంపీ రంజిత్ రెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని గోపినగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు అందెల కుమార్ యాదవ్. ఈ విస్తృత ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ విధివిధానాలు పథకాలు హామీలు ఓటర్లకు వివరించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో అద్భుతంగా పనిచేస్తుందని ప్రజల తరఫున ప్రజల కొరకు పాలన చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు అందెల కుమార్ యాదవ్ మాట్లాడుతూ... రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు విస్తృత సేవలు అందిస్తుందని నిరుద్యోగుల విషయంలో కానీ,మహిళలకు ఉచిత బస్సు సౌకర్య విషయంలో గాని,ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో గాని చాకచక్యంగా ప్రజల మన్ననలను పొందిందని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిక ఎంపీ సీట్లు గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశాడు. గోపి నగర్ లో ఇంటింటికి తిరిగి ప్రజలను చైతన్య పరుస్తూ చేవెళ్ల ప్రాంతం కంటెస్టెడ్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ రంజిత్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో జాంగిర్ భాయ్, అలీ భాయ్, యాదగౌడ్, వీరేశం గౌడ్,రాజు గౌడ్, హమాలి కృష్ణ యాదవ్, కుమార్ యాదవ్, సత్యనారాయణ యాదవ్, జయ, బేగం, గఫూర్ తదితరులు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి ప్రభుత్వంతోనే దేశాభివృద్ధి

– బిజెపి గెలుపుకై రాంపూర్ గ్రామంలో ఇంటింటికి ప్రచారం వెల్విస్తున్న బిజెపి నాయకులు

**(ప్రజా జ్యోతి మే04/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో శనివారం బిజెపి నాయకులు మహిళ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా ప్రజలకు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ముచ్చటగా మూడోసారి మోడీని ప్రధానమంత్రి చేయవలసిందిగా ప్రజలను కోరారు. వచ్చే నెల 13న పార్లమెంటు ఎన్నికలలో భాగంగా పువ్వు గుర్తుపై ప్రజలందరూ ఓట్లు వేయాలని వారు ప్రజలను కోరారు. బిజెపి ప్రభుత్వంతోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని వారు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో తలకొండపల్లి బిజెపి మహిళ మండల అధ్యక్షురాలు జయమ్మ, మండల జనరల్ సెక్రటరీ కృష్ణవేణి, గ్రామ అధ్యక్షులు ప్రావీణ్ గౌడ్, సీనియర్ నాయకులు శాంతమ్మ, మాజీ అధ్యక్షుడు సప్పిడి మహేష్, శ్రీకాంత్,కాకి జంగిలి, మంజలలు తదితరులు పాల్గొన్నారు.



# మన భవిష్యత్తును పోషకయుక్తం చేసుకుందాం

- అంతర్జాతీయ శిశు పోషకాహార ప్రాముఖ్యత
- డాక్టర్ రెంటాల నవీన్ ఎంబిబిఎస్ ఎండి ఓమ్నీ హాస్పిటల్స్




**శేరిలింగంపల్లి, మే04 (ప్రజాజ్యోతి):** దేన్నయినా సాధ్యం చేసుకోగల ఈ ప్రపంచంలో,పిల్లల ఆరోగ్యం,శ్రేయస్సును నిర్ధారించడం చాలా కీలకమైనది. వారి ఎదుగుదలను పెంపొందించే అనేక కోణాలలో,పిల్లల పోషణ అనేది అద్భుత ప్రాముఖ్యత కలిగిన అంశం.ప్రపంచ వ్యాప్తంగా, కోట్లాది మంది పిల్లలు పోషకాహార లేమి అత్యవసర సవాలును ఎదుర్కొంటున్నారు. ఇది వారి శారీరక ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా వారి యొక్క నేర్చుకునే శక్తిసామర్థ్యాలకు,భవిష్యత్తు అవకాశాలకు ఆటంకం కలిగిస్తుంది.ఉజ్వల భవితను రూపొందించడానికి ఈ సమస్యను పరిష్కరించాల్సిన ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం.పోషకాహారం అనేది పిల్లల ఎదుగుదలకు ప్రాథమికంగా కావాల్సిన అంశాల్లో ఒకటి.ఆరోగ్యకరమైన,ఆకాంక్షలు నెరవేర్చుకోగల జీవితానికి వేదిక ను ఏర్పాటు చేస్తుంది.సరైన పోషకాహారం అనేది మెదడు అభివృద్ధికి,రోగనిరోధక వ్యవస్థ పనితీరుకు, బాల్య జీవితంలో ఎదుగుదలకు చాలా ముఖ్యమైనది.పిల్లలు ఎదిగే ముఖ్యమైన సమయంలో పోషకాహార లేమి కోలుకోలేని పరిణామాలకు దారి తీస్తుంది.ఇది పిల్లల శారీరక, అభ్యసన సామర్థ్యాలను యుక్తవయస్సులో బాగా ప్రభావితం చేస్తుంది.దురదృష్టవశాత్తు, ప్రపంచవ్యాప్తంగా చాలా మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతూనే ఉన్నారు. పోషకాహారం అందుబాటులో లేకపోవడం,పేదరికం,తగినంత ఆరోగ్య సంరక్షణ లేకపోవడం, పరిసరాలకు సంబంధించిన అంశాలు,పరిస్థితులు ఈ సవాలుకు దోహదం చేస్తాయి.పిల్లల పోషకాహార లోపాన్ని పరిష్కరించడానికి ప్రభుత్వాలు, సంఘాలు,ఎన్జీవోలు (స్వచ్ఛంద సంస్థలు), ప్రైవేట్ రంగంతో సహా వివిధ వాటాదారులను కలిగి ఉండే బహుముఖ విధానం అవసరం.పోషకాహార-నిర్దిష్ట జోక్యాలలో పెట్టుబడి పెట్టడం,తల్లిపాలను ప్రోత్సహించడం, సూక్ష్మపోషక సప్లిమెంటేషన్ అందించడం, ప్రధాన ఆహారాన్ని బలపరచడం వంటివి పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి కీలకం.అదనంగా, పోషక ఆహారాలకు లభ్యతను మెరుగుపరచడం, వ్యవసాయ దిగుబడులను మెరుగుపరచడం, సామాజిక భద్రతా చర్యలను బలోపేతం చేయడం దీర్ఘకాలిక పరిష్కారాలకు దోహదం చేస్తాయి. విద్యపై ఉద్దేశించిన ప్రచారాలు, కమ్యూనిటీలలో పాతుకుపోయిన కార్యక్రమాలు,పోషకాహారంపై దృష్టి సారించిన కౌన్సెలింగ్ అనేవి ప్రవర్తనా మార్పులను అలవర్చడంలో, ఆరోగ్యం, శ్రేయస్సు చుట్టూ సంస్కృతిని రూపొందించడం లో అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.చిన్న పిల్లల పోషకాహారంలో పెట్టుబడి పెట్టడం ద్వారా దేశాలు ఆ పిల్లలకు చక్కటి జీవితాలను అందిస్తూ వారికి సంబంధించిన మరో తరం పేదరికం బారిన పడకుండా చూడగలుగుతాయి.

## పార్లమెంటు అభ్యర్థి మల్లు రవి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**(ప్రజాజ్యోతి మే04/ తలకొండపల్లి)** తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామంలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లు రవి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచార కార్యక్రమంనిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి లిముఖ్య అతిథులుగా మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డొకురి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ చేతి గుర్తు కి ఓటు వేసి మల్లు రవిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలోమండల అధ్యక్షులు డోకుర్ ప్రభాకర్ రెడ్డి,ఇంద్ర శోభన్ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు విష్ణు గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాంపూర్ మాజీ ఎంపీటీసీ తిక్కల వెంకటయ్య,చంద్రధన మాజీ ఎంపీటీసీ రాములు,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఔరుచింతల అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు జగన్నాథం,పర్వతాలు తిక్కల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బిసి ముద్దుబిడ్డ కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుందాం

- మాజీ ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్



**చేవెళ్ల మే 04 (ప్రజా జ్యోతి):** బీసీ ముద్దు బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజును గెలిపించుకుందాం అని మాజీ ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్ అన్నారు.చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో ఆయన ప్రజా జ్యోతి ప్రతినిధితో ప్రచారంలో భాగంగా మాట్లాడుతూ...చేవెళ్ల పార్లమెంటు బిఆర్ఎస్ అభ్యర్థి రంగారెడ్డి జిల్లా ముద్దుబిడ్డ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్,మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కాసాని వెనుకబడిన 96 బిసి ఎస్సీ ఎస్టీ మైనార్టీ కులాలను ఐక్యం చేసి వారి అభివృద్ధికి కృషి చేశారన్నారు. బీసీల అభివృద్ధి కొరకు తన జీవితాన్ని త్యాగం చేసిన కాసాని జ్ఞానేశ్వర్ ను పార్లమెంటుకు పంపిస్తే మన కులాలన్నీ అభివృద్ధి పరచటంలో మన గొంతు వినిపించడంలో మన బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ కులాలన్నీటిని అభివృద్ధి చెందడానికి కాసాని జ్ఞానేశ్వర్ లాంటి బీసీ నాయకుని గెలిపించాలని ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయాలని ప్రతి ఓటర్ ను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు.కెసిఆర్ కలలు కన్న బంగారు తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగ్య స్వాములు కావాలని ప్రతి బీసీ బిడ్డ కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా నిలవాలన్నారు. రాజకీయంగా బీసీలను అణిచివేస్తున్న రాజకీయ పార్టీలను ఓడించాలన్నారు. బలహీన వర్గాలు అందరూ ఏకమై కాసానిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## మున్సిపల్ పరిధిలోని బుల్కాపురం గ్రామంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులు బిజెపిలోకి చేరిన నాయకులు



**శంకర్ పల్లి మే 4 (ప్రజా జ్యోతి),** పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా చేవెళ్ల నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ కొనసాగుతోంది. ప్రతీ రోజూ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి వందలాది మంది నాయకులు, కార్యకర్తలు బీజేపీలో చేరుతున్నారు.శంకర్ పల్లి, మున్సిపల్ పరిధిలోని బు గ్రామానికి చెందిన వంద మంది భారతీయ జనతా పార్టీలో చేరారు. భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు స్టేట్ ప్రభాకర్ రెడ్డి, పరమేశ్వర్ రెడ్డి, దయాకర్ రెడ్డిల నాయకత్వంలో శుక్రవారం నాడు పార్టీలో చేరిన వీరికి బీజేపీ చెవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కాషాయ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ 2047 నాటికి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్ర భాగన నిలపడమే ప్రధాని నరేంద్ర మోదీ లక్ష్యమన్నారు చేవెళ్ల బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి. దేశాభివృద్ధి కోసం అహర్నిశలు పాటుపడుతున్న ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ మాత్రమేన్నారు. దేశాన్ని ఆర్థిక పథంలో నడుపుతున్న మోదీని మరోసారి ప్రధానిని చేయాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందన్నారు. తొలిసారి ఓటుహక్కును వినియోగించుకోబోతున్న యువతీ, యువకులు తమ అమూల్యమైన ఓటును దేశానికి గర్వకారణంగా నిలుస్తున్న నరేంద్ర మోదీకి మాత్రమే వేయాలని కోరారు. చేవెళ్ల నియోజకవర్గంలో ఈ సారి భారతీయ జనతా పార్టీ జెండా ఎగురబోతోందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుందన్నారు. గతంలో ఆయన బీఆర్ఎస్ లో ఉండి కాంగ్రెస్ కార్యకర్తలను వేధించారని ఇప్పుడు వారంతా రంజిత్ రెడ్డికి వ్యతిరేకంగా తిరగబడుతున్నారని కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ చేవెళ్లి కన్వీనర్ కేఎస్ రత్నం, పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల చూపు కాంగ్రెస్ వైపు..!

- కాంగ్రెస్ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరికలు
- కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం




**నందిగామ, మే 04(ప్రజాజ్యోతి):** నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంకాల శ్రీశైలం ఆధ్వర్యంలో యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదే విధంగా కాంగ్రెస్ పార్టీ పథకాలకు ఆకర్షితులై బారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి వంశీ చందర్ రెడ్డిని గెలిపించాలని చేగూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వంశీ చెందర్ రెడ్డి ని బారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆవుల శివ శంకర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్థిక సాయం

- మహమ్మద్ సర్వర్ కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



**(ప్రజా జ్యోతి మే04/ తలకొండపల్లి)** మండల పరిధిలోని పడకల్ గ్రామానికి చెందిన మహమ్మద్ సర్వర్ నిన్న రాత్రి బ్రెయిన్ స్ట్రోక్ కు గురై మృత్యువుతో పోరాడి ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మహమ్మద్ సర్వర్ (20) సంవత్సరాలు మహమ్మద్ సర్వర్ మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాస్ రెడ్డి, గ్రామ మాజీ ఉపసర్పంచ్ జిల్లెల్ల శ్రీశైలం యాదవ్, మండలం ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు జోగు రమేష్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబ సభ్యులు మహమ్మద్ షరీఫ్ కు ప్రభాకర్ రెడ్డి 3,000 మరియు కాసు శ్రీనివాస్ రెడ్డి 5,000 జల్లల శ్రీశైలం యాదవ్ 2,500 మొత్తం10,500 కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు జల్లెల శ్రీశైలం యాదవ్,ఉపాధ్యక్షులు తిరుపతి గౌడ్,పార్టీ నాయకులు జోగు రామచంద్రయ్య,బర్ల రఘుపతి,బురిగల రమేష్, అమృత లింగం,సుధాకర్ రెడ్డి,లింగం,శివకుమార్, సాకలి సత్తయ్య,ఎండి గౌస్, ఎండి వాజిద్, ఎండి బషీర్, లట్టుపల్లి జగ్గారెడ్డి, పడకల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బ్లాస్టింగ్ మార్గదర్శకాలపై సమన్వయ సమావేశం





శేరిలింగంపల్లి,మే 04(ప్రజాజ్యోతి): సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ మెయిన్ కాన్ఫరెన్స్ హాల్లో శనివారం సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సీపీ డీ జోయల్ డేవిస్, ఐపీఎస్., జోనల్ డీసీపీలు ఏసీపీలు, ఎక్స్ ప్లోజివ్ డిపార్ట్మెంట్, ఫైర్ డిపార్ట్మెంట్, కార్డియా ప్రతినిధులు, బ్లాస్టింగ్ నిర్వాహకులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. బ్లాస్టింగ్ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. లైసెన్స్ లేకుండా ఎవరూ బ్లాస్టింగ్ చేయవద్దన్నారు. అన్ని నిబంధనలు పాటించాలన్నారు. వారికి ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సమన్వయ సమావేశంలో శంషాబాద్ డిసిపి నారాయణరెడ్డి, ఐపీఎస్,బాలానగర్ డిసిపి శ్రీనివాసరావు, ఐపీఎస్,రాజేంద్రనగర్ డిసిపి శ్రీనివాస్ ఐపీఎస్., ఏడీసీపీలు ఏసీపీలు,ఎక్స్ ప్లోజివ్ డిపార్ట్మెంట్, ఫైర్ సేఫ్టీ డిపార్ట్మెంట్, కార్డియా ప్రతినిధులు, ఇన్స్పెక్టర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గద్వాల్ జేజమ్మ డీకే అరుణ పుట్టినరోజు వేడుకలు

- కేక్ కట్ చేసి తినిపించుకున్న కొత్తూరు బిజెపి నాయకులు
- వేడుకలకు హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు

నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, అమడపురం నరసింహ గౌడ్, నాగరాజు చారి



కొత్తూరు మే 04 (ప్రజా జ్యోతి) మహబూబ్నగర్ పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థి గద్వాల జేజమ్మ డీకే అరుణ పుట్టినరోజు వేడుకలను కొత్తూరు మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజ్ చారి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, పార్లమెంట్ అమడపురం నరసింహ గౌడ్, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వచ్చే ఏడాది ఎంపీగా డికే అరుణ పుట్టినరోజు జరుపుకోవాలని ఆకాంక్షించారు. రాబోయే ఎన్నికల్లో డీకే అరుణ భారీ మెజారిటీతో గెలవడం ఖాయమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు మండల అధ్యక్షుడు మంగలి రమేష్,భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు సదానంద్ గౌడ్,శ్రీనివాస్ , గణేష్, మాణిక్యం, శివలింగం, జోక్కు కుమార్, మల్లారెడ్డి, రణధీర్ గౌడ్, మల్లేష్, గణేష్, సురేందర్, అంబటి శ్రీశైలం, సురేందర్, శేఖర్, నవీన్, శివ, చంద్రశేఖర్, ప్రశాంత్, గణేష్ మహేష్ పత్లవత్, నవీన్ శేఖర్ ప్రశాంత్, సుమన్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మంత్రసాని దినోత్సవ వేడుకలు

- ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఎండీ డా ఎవిటా ఫెర్నాండెజ్ వెల్లడి



హైదరాబాద్, మే 04 (ప్రజా జ్యోతి) : ఫెర్నాండెజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలోని ఫెర్నాండెజ్ స్టార్క్ హోమ్(బంజారాహిల్స్), ఫెర్నాండెజ్ హాస్పిటల్(బొగ్గులకుంట)లో శనివారం అంతర్జాతీయ మిడ్‌వైఫ్(మంత్రసాని) దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చైర్పర్సన్, ఎండీ డా.ఎవిటా ఫెర్నాండెజ్ తెలిపారు. 2017 నుండి తెలుగు రాష్ట్రాలకు మంత్రసాని సేవలను పరిచయం చేయడంలో అగ్రగామిగా ఉన్న ఫెర్నాండెజ్ ఫౌండేషన్ పోషణ, జీవన వృద్ధి(ట్రీ ఆఫ్ లైఫ్), అనుసంధానానికి ప్రతీకగా మిడ్‌వైఫ్(మంత్రసాని)ల తత్వానికి గౌరవప్రదంగా ఈ వేడుకలను నిర్వహించామన్నారు. ఈ సంబరాలు తల్లిదండ్రులు, ఆరోగ్య సంరక్షణ నిపుణులు, అనుభవజ్ఞులైన మంత్రసానులతో పాటు ఫెర్నాండెజ్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్లకు ఆతిథ్యం ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారికి ఫౌండేషన్ బృందం ప్రత్యేకంగా మిడ్‌వైఫరీ ఓపెన్ హౌస్ చికిత్స అందించారని తెలిపారు. మిడ్‌వైఫరీ నేతృత్వంలోని సహజ జననాల ప్రపంచం గురించి ప్రత్యేకమైన అవగాహనను అందించారన్నారు. ఇందులో భాగంగా అనుభవజ్ఞులైన మంత్రసానులు కాబోయే తల్లులకు మిడ్‌వైఫరీ సంరక్షణ యొక్క సమగ్ర సమాచారాన్ని వివరిస్తూ మార్గనిర్దేశం చేశారని తెలిపారు. ఇందులో పాల్గొన్నావారు ప్రసవ నొప్పులను తగ్గించే లక్ష్యంతో అరోమాథెరపీ, వాటర్ బర్త్ వంటి వినూత్న పద్ధతులను తెలుసుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫెర్నాండెజ్ హాస్పిటల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ తారకేశ్వరి ఎస్, మిడ్‌వైఫరీ సర్వీసెస్ డైరెక్టర్ ఇందర్‌జీత్ కౌర్ తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో భారీ

# మెజారిటీతో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

– వి జగదీశ్వర్ గౌడ్



శేరిలింగంపల్లి,మే04 (ప్రజాజ్యోతి): చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్.జి.రంజిత్ రెడ్డి కి సంపూర్ణ మద్దతుగా నిలుస్తున్న శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థికి ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు. ఈరోజు శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని గోపి నగర్ నందు ఇంటింటికి ప్రచారంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు కోరారు,తెలంగాణ రాష్ట్రం మన సీఎం శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో అభివృద్ధే ప్రధాన ఎజెండాగా ముందుకు సాగుతున్నారని,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉందని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు, నాయకులు, మహిళలు, యువకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గత పదేళ్ళలో గౌడన్నలను పట్టించుకోలేదు

- షాద్ నగర్ నియోజకవర్గ గౌడ సమ్మేళనం
- ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి
- పాల్గొన్న మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్





కొత్తూరు మే 04 (ప్రజా జ్యోతి) గత పది ఏళ్లలో గౌడన్నల గురించి గత ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గౌడన్నల కోసం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను పెద్ద ఎత్తున తీసుకోబోతున్నామని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి,మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ అన్నారు. షాద్ నగర్ కుంట్ల రాంరెడ్డి గార్డెన్ లో గౌడ్ సంఘము నేతలు గౌడ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ గౌడ సమ్మేళన కార్యక్రమానికి గౌడ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో "మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి" మాట్లాడుతూ.. గౌడ సోదరులంతా నా కుటుంబ సభ్యులు, గౌడ సోదరులకు నేను చెప్పేది ఒక్కటే మనం అంత కలిసి మంచి ఎమ్మెల్యేను గెలిపించుకున్నాం. అలాగే మంచి వ్యక్తి మన కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డిని కూడా గెలిపించుకుందాం అని అన్నారు. ఒక గౌడ బిడ్డ వంద మందితో సమానం అని ఎన్నికల్లో పని చేసి మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మీ గౌడ సంఘం నుంచి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. మీ గౌడ కులానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది అని అన్నారు. గత 10 ఏండ్లలో మీ గౌడలను పట్టించుకోలేదు కాబట్టి మీ ఓటుతో బీజేపీ,బిఆర్ఎస్ కు బుద్ది చెప్పాలని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ..గౌడ సంఘాలకు,గౌడ మిత్రులకు కాంగ్రెస్ పార్టీలో మాత్రమే అభివృద్ధి ఉందే,గతంలో 10 ఏండ్లు పరిపాలించిన గత ప్రభుత్వం రాజకీయంగా, వ్యాపారంగా,గౌడ సంఘాలను ఎంతో ఇబ్బంది పెట్టి కించపరిచారు. కాబట్టి అలాంటి ఆరాచకపు పార్టీలను తరిమికొట్టే సమయం వచ్చింది. మన పాలమూరు ముద్దు బిడ్డ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గారికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి అని అన్నారు. మీ సమస్యలన్నీ కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది అని అన్నారు. ఎల్లప్పుడూ మీకు తోడుగా కాంగ్రెస్ పార్టీ ఉంటుంది అన్నారు. అంతే కాకుండా మన అదృష్టం మన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంతన్న మరియు కాబోయే ఎంపీ వంశన్న మన పాలమూరు బిడ్డలు కాబట్టి మన నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేస్తారని అన్నారు. ఎక్కడ మీకు ఎలాంటి అవకాశం ఉన్న మీకు కాంగ్రెస్ పార్టీ, నేను, ప్రతాపన్న అంత కలిసి మీకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ బాలరాజు గౌడ్,గోవర్ధన్ గౌడ్, సుదర్శన్ గౌడ్,కట్ట వెంకటేష్ గౌడ్,ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్,మాజీ సర్పంచులు రాఘవేందర్ గౌడ్,మహేష్ గౌడ్,రాములు గౌడ్,అశన్న గౌడ్,మాజీ ఎంపీటీసీ శేఖర్ గౌడ్,కుమార్ గౌడ్,ప్రభు లింగం గౌడ్, రాములు గౌడ్,గోవర్ధన్ గౌడ్, మల్లేష్ గౌడ్,రాములు గౌడ్ మరియు గౌడ సంఘం నేతలు తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# లిమిటెడ్ ఎడిషన్ మ్యాంగో ఫ్లేవర్‌ను ఆవిష్కరించిన టిక్ టాక్

**హైదరాబాద్, మే 04 (ప్రజా జ్యోతి) :** ఈ వేసవిలో స్వీట్-ప్యాకేజ్డ్ ఉత్పత్తులకు సంబంధించి ప్రపంచ ప్రముఖ తయారీదారులలో ఒకటైన ఫెర్రెరో ఇండియా(ఫెర్రెరో గ్రూప్‌లో భాగం) మిఠాయి బ్రాండ్ టిక్ టాక్ ఈ బ్రాండ్ తాజాగా లిమిటెడ్-ఎడిషన్ మ్యాంగో ఫ్లేవర్డ్ టిక్ టాక్‌ను ప్రారంభించిందని ఫెర్రెరో ఇండియా మార్కెటింగ్ హెడ్(పిల్స్ అండ్ గమ్స్) జోహెర్ కపుస్వాలా శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ టిక్ టాక్ పోర్ట్ ఫోలియోలోని ఇతర మింట్‌ల మాదిరిగా కాకుండా, ఈ కొత్త వేరియంట్ వినియోగ దారులకు నిజమైన మామిడి రుచిని రుచిలో మాత్రమే కాకుండా ప్యాకేజింగ్ రంగులలో కూడా అందిస్తుందన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో భారీగా చేరిన మైనారిటీ నాయకులు

– మైనార్టీలకు, బడుగు, బలహీన వర్గాలకు అండగాకాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ ఉంటుంది

– శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్



**కూకట్‌పల్లి, మే 04 (ప్రజా జ్యోతి) :** ప్రజల ఆశీర్వాదం బలంగా ఉందని,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని మెజార్టీ సాధిస్తుందని, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థిని గెలిపిస్తే మరింత అభివృద్ధి చేసుకొనే అవకాశం ఉందని శేర్లింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మిత్ర హిల్స్ నాయకులు శనివారం సయ్యద్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో మున్న ,రఫీ ,మొహమ్మద్ షఫీ, గౌస్, సత్తార్, ఇర్ఫాన్, మొహామీద్ ఖాదీమ్, షెబినా, ఎండి గౌస్, ఎండి ఖాజా, సయ్యద్ అలీ, ఎస్.కె యాకుబ్, సయ్యద్ కాలీమ్, యాసిన్, ఫిరోజ్ లు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం వారికి కాంగ్రెస్ పార్టీ కండువాను కాపీ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో సిటీకి అనుకోని ఉన్న శేరిలింగంపల్లి అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటామని, ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి నియోజకవర్గంలోని అన్ని డివిజన్లను అభివృద్ధి చేస్తామని అన్నారు. అందుకు కార్యకర్తలు సిఫాయిల్లా పనిచేలాని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రదీప్, అరుణ యాదవ్, మున్న, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేది పత్రికలు

– మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి



**కూకట్‌పల్లి, మే 04 (ప్రజా జ్యోతి) :** ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండేది పత్రికలేనని మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి అన్నారు. సియాసత్ ఉర్దూ పేపర్ 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మూసాపేట రాయల్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు రావడం అవినీతిని వెలికితీయడంలో పత్రికలు ప్రసారం మాధ్యమాలు ఎంతగానో దోహదప డతాయన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఒక పత్రిక 75 సంవత్సరాలు మముగడ సాగించడం గొప్ప విషయం అభినందనీయం అన్నారు. పత్రిక నడపాలంటే ఎంతో వ్యయ ప్రయాసలు ఖర్చుతో కూడుకున్న వ్యవహారం అన్నారు. దేశం కోసం ప్రాణాలు ధార పోసింది దేశానికి దశ దిశ చూపింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అన్నారు గత పది సంవత్సరాలుగా బిజెపి హయాం లో దేశ ప్రజలకు వరిగింది ఏమీ లేదన్నారు. జీఎస్టీ పేరుతో దేశ ప్రజలపై మోయలేని భారాన్ని మోపిందన్నారు ఒకసారి కాంగ్రెస్ కు అవకాశం ఇస్తే అభివృద్ధికి అవకాశం ఇచ్చినట్లు అవుతుందన్నారు. కార్యక్రమంలో సియాసత్ పేపర్ ఎండి అమీర్ అలీ ఖాన్, టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, ఓబీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి వేణు, నియోజకవర్గ కోఆర్డినేటర్ వినయ్ రెడ్డి తదితరులు మాట్లాడారు.

### సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు

# ఇస్తామని బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేసింది

– రాష్ట్ర కార్యదర్శి బోయిడి నాగేంద్ర బాబు

**కూకట్ పల్లి, మే 04 (ప్రజా జ్యోతి) :** కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మోసం చేసిందని రాష్ట్ర కార్యదర్శి బోయిడి నాగేంద్రబాబు అన్నారు. శనివారం జఎన్టీయూ యూనివర్సిటీ లో రాష్ట్ర కార్యదర్శి బోయిడి నాగేంద్ర బాబు ఆధ్వర్యంలో మహాబాత్ కి దుకాన్ కార్యక్రమాన్నీ ప్రారంభించారు. యువ న్యాయ్ పాత్రలని విద్యార్థులకు అందచేసి బీజేపీ నరేంద్రమోదీ సంవత్సరానికి ఇస్తా అని చెప్పిన 2 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా మోసం చేశారని, అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో 20 కోట్ల ఉద్యోగాలు ఇవ్వకుండా యువతను మోసం చేసిన తీరును వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వస్తే యువతకు కలిగే ప్రయోజనాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూ యూనివర్సిటీ అధ్యక్షుడు అధరష్, వైస్ ప్రెసిడెంట్ షన్ముక్, జెనరల్ సెక్రెటరీ భారత్, సెక్రెటరీస్ వంశీ కృష్ణ, ఏశ్వంత్ , ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




### చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్‌కి

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థికి, గణస్వాగతం పలికిన షాబాద్ మండల ప్రజలు

– రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల మెజారిటీ దేశానికి ఆదర్శం కావాలి

– చేవెళ్ల కాంగ్రెస్ అసెంబ్లీ ఇన్చార్జి పామేనా భీమ్ భరత్ ఉద్ఘాటన!





**పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం షాబాద్ మండల కేంద్రము లో ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి కి గజ మాల వేసి నాయకులు,వివిధ గ్రామాల ప్రజలు విచ్చేసి ఆయన ఘన స్వాగతం పలికారు. వందల కొద్దీ ప్రజలతో రోడ్డు షో నిర్వహించారు.**

**షాబాద్ ప్రజా జ్యోతి (04.04.2024)** అనంతరం మండల కేంద్రము లోని ఎం ఎస్ గార్డెన్ లో సమావేశం ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... ఆగష్టు 15 రోజు 2 లక్షల రుణ మాఫీ చేస్తామని,3500 ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు. బీజేపి పాలిత రాష్ట్రాల్లో తెలంగాణా లోని హామీల మాదిరిగా ఎటువంటి పథకాలు లేవని,కొవిడ్ సమయంలో పేదలకు ఉచితంగా వస్తువులు పంపిణీ చేశానన్నారు. భీం భరత్ మాట్లాడుతూ... షాబాద్ మండలం నుంచి 10వేల మెజారిటీ ఇస్తామని అన్నారు.ప్రధాన మంత్రి నరేంద్ర మోడి ప్రతి సంవత్సరం 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని యు-వకులను మోసం చేశారన్నారు. టీ పీ సి సి ప్రధాన కార్యదర్శి ఎలగంటి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ..బీజేపి దేవుని పేరుతో రాజకీయం చేస్తుందని అన్నారు.పార్లమెంట్ ఎన్నికల అనంతరం కరెంట్ బిల్లు కట్టనవసరం లేదని,అలాగే మహిళలకు ₹ 2500, పింఛన్లు 4000 రూ, ఆగష్టు 15 తేదీ లోపు రైతులకు రెండు లక్షల రుణ మాఫీ చేస్తామని,డబుల్ బెడ్ రూం ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు.కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ఇప్పటికే అమలు చేసిన నాలుగు గ్యారంటీ లు దోహదపడతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి సెక్రటరీ లు పిసరీ సురేందర్ రెడ్డి, రాంరెడ్డి,సున్నపు వసంతం,చేవెళ్ల యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు పెంట రెడ్డి,అనిత సురేందర్ రెడ్డి, రషీద్ భాయ్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, ఎంపీటీసీ లు కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్,చల్ల రవీందర్ రెడ్డి, సత్య నారాయణ రెడ్డి,మద్దూరు మల్లేష్,మహిళా అధ్యక్షురాలు అశ్విని, సీనియర్ నాయకులు తమ్మలి రవీందర్, రవీందర్ రెడ్డి,అక్తర్, దండు రాహుల్,సర్పంచ్ లు చెన్నయ్య, జనార్ధన్,సుబ్రహ్మణ్యేశ్వరి,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రయోజనాల కోసం తెగించి కొట్లాడేది బీఆర్ఎస్ మాత్రమే

– రాజాపూర్‌లో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం




**రాజాపూర్ మే 04( ప్రశజాజ్యోతి ):-** తెలంగాణ ప్రయోజనాల కోసం తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తెగించి కొట్లాడేది బీఆర్ఎస్, పార్టీ అధినేత కేసీఆర్ మాత్రమేనని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు.శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి గెలుపు కోసమై ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ లాంటి నాయకత్వం ఎంతో అవసరమని వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు ఆనంద్ గౌడ్, అల్లే శ్రీనివాస్, రాచమల్ల యాదగిరి, విజయ్ కుమార్, బైండ్ల నరసింహ, భీమగళ్ల నరసింహ, సున్నపు శ్రీనివాస్, లింగం, యాదగిరి, నవీన్ కుమార్, మల్లేష్, రవి, రాజు,మహేష్, బోడగుట్ట తండాలో సేవ్యా నాయక్, బంగారు వెంకటేష్, పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.



## అమెరికాలో డా రాజ్ నారాయణ్ ముదిరాజ్‌కు ఘన సన్మానం



**హైదరాబాద్, మే 04 (ప్రజా జ్యోతి) :** గత 40 సం.లుగా సమాజ సేవలో నిర్విరామంగా సమాజాభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ మేధావుల ఫోరం, తెలంగాణ ఇంటెలెక్చుల్స్ ఫోరం రాష్ట్ర శాఖ అధ్యక్షులు డాక్టర్ రాజనారాయణ ముదిరాజ్ ను యూనివర్సిటీ ఆఫ్ నార్త్ టెక్సస్ అమెరికా డైరెక్టర్, ప్రొఫెసర్ లావిరి మొర్రో లవరి మోరటౌ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినట్టు శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ.డేవిడ్ ఏ డైని డేవిడ్, ప్రొ.ఒలివియా హైనెస్, ప్రొఫెసర్ స్టింగ్టే స్క్బర్, ప్రొ.గాయత్రి పాల్గొని యూనివర్సిటీ నుండి ప్రశంసా పత్రం బొకేతో ఘనంగా సన్మానించినట్లు చెప్పారు.

# హస్తం పేదల నేస్తం

– చేవెళ్లలో రంజిత్ రెడ్డి గెలుపు ఖాయం

– పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి





**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** హస్తం పేదల నేస్తామని చేవెళ్ల పిఏసిఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి డిసిసి ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి అన్నారు. రంజిత్ రెడ్డి మద్దతుగా చేవెళ్ల మండలం మిర్జా గూడ బస్తే పూర్ గ్రామాలలో మాజీ సర్పంచ్ భీమయ్య జనార్ధన్ ఆధ్వర్యంలో దామరగిద్ద గ్రామంలో మాజీ జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... హస్తం పేదల నేస్తం అని కాంగ్రెస్ పార్టీ హయాంలో పేదలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సుస్థిర పాలన సాధ్యమవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీ పథకాలలో నాలుగు గ్యాలరీ పథకాలను అమలు చేసుకున్నామని గుర్తు చేశారు. ఆగస్టు 15 వరకు రైతులకు రెండు లక్షల రుణమాఫీని చేస్తానని సీఎం హామీ ఇచ్చాడని అన్నారు. పదేళ్ల బిజెపి పాలనలో తెలంగాణకు ఏం చేశారో చెప్పి ఓట్లు అడగాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ నియంత పాలనను కాదని కాంగ్రెస్ ప్రజా పాలనను కోరుకొని ప్రజలు రాష్ట్రంలో అధికారాన్ని ఇచ్చారన్నారు. రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను గెలిపించాలన్నారు. రాహుల్ గాంధీ ప్రధాని అయితే సంవత్సరానికి ప్రతి మహిళకు లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. చేవెళ్లలో గడ్డం రంజిత్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. చేవెళ్ల ప్రాంతాన్ని ఎన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లాలంటే పార్లమెంటులో రంజిత్ రెడ్డి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గోనె ప్రతాప్ రెడ్డి, పిసిసి సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ వెంకటేష్ గుప్తా, ఎంపీటీసీలు గుండాల రాములు, భూపతి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, సంజీవ, అంజన్ యాదవ్, మల్లేష్, మండల ఉపాధ్యక్షుడు పాండు యాదవ్, సత్తయ్య, మల్లారెడ్డి, దొడ్డి మల్లేష్, ఏర్పుల అంజయ్య, అనిల్, జంగీర్ రామచంద్రయ్య, రామస్వామి, ఏర్పుల మల్లేష్, సామేల్,సోషల్ మీడియా ఇన్చార్జ్ మాణిక్యం, రాజు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గ్యారంటిలను పూర్తిస్థాయిలో అమలు చేస్తాం

– చౌటకూర్, పుల్కల్ మండలాల్లో కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాలు

– నియోజకవర్గంలో పరిశ్రమలను స్థాపించి యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పిస్తాం

– రాష్ట్ర వైద్య ఆరోగ్య మంత్రి దామోదర్ రాజనర్సింహ







**అందోల్, మే 04 (ప్రజాజ్యోతి):** అందోల్ నియోజకవర్గంలోని చౌటకూరు పుల్కల్ మండల కేంద్రాల్లో వేరువేరుగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాల్లో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశాల్లో పాల్గొన్న మంత్రి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలను స్థాపించి యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాలు కల్పిస్తామని యువతకు భరోసా కల్పించారు. మే 13 న జరిగే పార్లమెంటు ఎన్నికల సందర్భంగా జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్ షెట్కార్ గారిని అఖండ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఇచ్చిన 6 గ్యారంటీలను, వాగ్దానాలను పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామన్నారు. అందోల్ నియోజక వర్గంలో గతంలో తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్నపుడు చేసినా అభివృద్ధి పనులు తప్పా కొత్తగా గత పది ఏండ్లలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరగలేదన్నారు. నియోజక వర్గంలో ప్రతి మండలంలో మోడల్ స్కూళ్లు, గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసి మెరుగైన విద్య ను అందించామన్నారు. నియోజక వర్గంలో అనేక లింక్ రోడ్లు ను నిర్మించామన్నారు. సింగూర్ ద్వారా సాగునీరు అందించేందుకు కృషి చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల ను అమలు చేశామన్నారు. పుల్కల్ మండల కేంద్రానికి రాకపోకల కోసం బ్రిడ్జి నిర్మాణం చేపడతామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ఇప్పటికే 500 కోట్ల రూపాయలతో శంకుస్థాపన పనులకు శ్రీకారం చుట్టామన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రణాళికలను రూపొందిస్తున్నామన్నారు. నియోజకవర్గంలో పరిశ్రమలను స్థాపించి ఉద్యోగ , ఉపాది అవకాశాలు నిరుద్యోగ యువతకు కల్పించేలా చర్యలు చేపట్టామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటూ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలమన్నారు. కార్యకర్తలు లేనిది నాయకుడు కాలేడు అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో ఇచ్చిన 5 గ్యారెంటీలను అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామన్నారు.

# కాసానిని ఆదరించి గెలిపించండి

– మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్

– కాసాని కి మద్దతుగా బిఆర్ఎస్ నాయకుల ప్రచారం





**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** కాసాని జ్ఞానేశ్వర్ ను ఆదరించి గెలిపించాలని చేవెళ్ల బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ పేర్కొన్నారు. బలహీన వర్గాల గొంతుకవిజ్ఞానేశ్వర్ గెలుపు కోసం చేవెళ్ల మండలం అల్లవాడ జాలగూడ గ్రామాల్లో గ్రామ అధ్యక్షులు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సింగప్ప గూడ రామన్నగూడ చేవెళ్లలోని రంగారెడ్డి కాలనీ, సిపిఐ కాలనీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ప్రచారంలో ముఖ్యఅతిథిగా మంగలి బాలరాజ్ పాల్గొని స్థానిక నాయకులతో కలిసి కారు గుర్తుకే ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ ని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పెద్దోళ్ల ప్రభాకర్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్ ను ఆదరించి ప్రతి ఒక్కరు అండగా నిలవాలన్నారు. చేవెళ్లలో బలహీన వర్గాల గొంతుక అయిన కాసానిని భారీ మెజార్టీ గెలిపించాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ బిజెపి పార్టీలకు ఓటుతో ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. కాసాని గెలుపు చేవెళ్ల అభివృద్ధికి మలుపు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ల సంఘం అధ్యక్షులు శేరి శివారెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు వంగ శ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్లు మల్ రెడ్డి, అంజన్ గౌడ్, నరహరి రెడ్డి, వెంకటయ్య, కసిరే వెంకటేష్, మద్దెల చింటూ, శేరి రాజు, దర్శన్, రాఘవేందర్ రెడ్డి, తోట చంద్రశేఖర్, తెలుగు శ్రీనివాస్, ఉరడి రాంప్రసాద్, వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్, బ్యాగరీ సత్యం, పృద్వి, ఎల్లయ్య, భాస్కర్, వెంకట్, ఆయా గ్రామాల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కమలాన్ని ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించండి

### – బీజేపీ హైదరాబాద్ ఎంపీ ఎంపీ అభ్యర్థిణి మాధవీలత



**హైదరాబాద్, మే 04 (ప్రజా జ్యోతి) :** కాషాయ ధవళ వస్త్రాలు.. మెడలో రుద్రాక్షమాలతో హైదరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ భాజపా ఎంపీ అభ్యర్థిణి మాధవీలత జియాగూడలో ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రాత్రి ఓటర్లను కలుసుకున్నారు. జియాగూడ రంగనాథస్వామి దేవాలయం నుంచి మాధవీలత ఓపెన్టాప్ జీపులో ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎన్నికల ప్రచార యాత్ర అయినప్పటికీ ఆమె ఓ రాజకీయ నాయకురాలిగా కాకుండా ఆద్యంతం ఆమె ఓ యోగిణిలా దర్శనమివ్వడం విశేషం. మాధవీలత ఎన్నికల ప్రచార యాత్ర రంగనాథ్, కురుమబస్తీ, మల్లన్నవీధి, ఇందిరానగర్, భారత్నగర్, కేశవస్వామినగర్, జోషివాడి, 2జె బస్టాండ్ తదితర ప్రాంతాలలో కొనసాగింది. ఈ సందర్భంగా మాధవీలత జీపులోంచే ఓటర్లకు అభివాదం చేస్తూ, పార్లమెంటు ఎన్నికల్లో మనది ధర్మయుద్ధమని, ఈ యుద్ధాన్ని గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ పౌరుడిపైనా, ప్రతీ నారీపైనా ఉందని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో తన అభ్యర్థిత్వాన్ని బలపర్చాలని, కమలం గుర్తుకే ఓటేసి భాజపాను గెలిపించి హైదరాబాద్లో మన సత్తా లోకానికి చాటాలంటూ ఓటర్లకు అభ్యర్థించారు మాధవీలత ప్రచార యాత్రకు ఓటర్ల నుంచి విశేష స్పందన లభించింది. ప్రజా సమస్యలు అడిగి తెల్సుకుంటూ ఆమె తన యాత్రను ముందుకు కొనసాగించారు. ఈ కార్యక్రమంలో భాజపా సీనియర్ నేతలు మనోహర్, సుదర్శన్, శివకుమార్ యాదవ్, జె.లక్ష్మీనారాయణ, ఎమ్.బాలకృష్ణ, తులసీదాస్, ప్రవీణ్ కుమార్, సత్యనారాయణ, రాజ్ పాల్, సంతోష్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు తెలంగాణ మాదిగ సంఘాల ఐక్య మహాకూటమి మద్దతు

### – చేవెళ్లలో రంజిత్ రెడ్డి గెలుపు కోసం మాదిగలంతా కృషి చేయాలి

### – మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ



**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డికి తెలంగాణ మాదిగల మహాకూటమి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని మహాకూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ తెలిపారు.చేవెళ్ల కేంద్రంగా మాదిగ సంఘాల మహా కూటమి ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కన్వీనర్ సంగీతపు రాజలింగం మాదిగ గారి అధ్యక్షతన జరిగిన మీడియా సమావేశంలో కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ మాట్లాడుతూ.. గత పది సంవత్సరాలుగా మాదిగల్ని వంచించి ఉప ముఖ్యమంత్రిగా డాక్టర్. తాటికొండ రాజయ్యను ఆరు నెలలు కూడ కొనసాగాకుండా కుట్రపూరితంగా నిర్లక్ష్యంగా బర్తరఫ్ చేసిన టిఆర్ఎస్ పార్టీని ఓడించి దళితుల పక్షపాతి అయిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకున్న తెలంగాణ మాదిగలు, దగకోరు బీజేపీ మాదిగల చిరకాల ఆకాంక్ష అయిన ఎస్సి వర్గీకరణ వందరోజుల్లో చేస్తామని పది సంవత్సరాలుగా మోసం చేసిన తీరును ఎండగడుతూ టిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులను చిత్తు చిత్తు గా ఓడించి చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థి రంజిత్ రెడ్డి ని గెలిపించాలని తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి నిర్ణయించుకొని యావత్తు తెలంగాణలో 17 పార్లమెంటు స్థానాల్లోనూ కాంగ్రెస్ కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వనికి మద్దతుగా నిలుస్తుందని తెలంగాణ మాదిగ సంఘాల మహా కూటమి చైర్మన్ పోకల కిరణ్ కుమార్ మాదిగ పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా దళిత వ్యతిరేక మనువాద పార్టీ అయిన బిజెపికి ఏజెంట్ గా మారిన మాదిగల ద్రోహి మంద కృష్ణ ను మాదిగలెవ్వరు నమ్మొద్దని, తన స్వార్థ ప్రయోజనాల కోసం మాదిగ జాతిని తాకట్టు పెట్టి బిజెపికి కట్టుబానిసగా మారిన మంద కృష్ణ మాదిగను మాదిగ పల్లెల్లోకి రానియొద్దని తన మాదిగ జాతికి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ కన్వీనర్ శ్రీ.బోనసి రాములు మాదిగ, కూటమి వైస్ ఛైర్మన్ లాయర్ మల్లన్న మాదిగ, కూటమి ముఖ్య సలహాదారు సంగీతం రాజలింగం మాదిగ, కల్యాణి ప్రేమ్ రాజ్, జంగ్లీ నాగరాజు మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ, డాక్టర్ మనిందర్ మాదిగ, యాదయ్య మాదిగ, మల్లికార్జున్ మాదిగ తధితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్

### – ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### – చేవెళ్ల ఏసిపి జి కిషన్

**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణం లో వినియోగించుకునే విధంగా ప్రజలకు భరోసా కల్పించడం కోసమే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామని చేవెళ్ల ఏసిపి జి. కిషన్ తెలిపారు.లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చేవెళ్ల సీఐ లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు శనివారం చేవెళ్లలో వివిధ కాలనీలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఏసిపి జి. కిషన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ... ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు లొంగాకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఒకసారి ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించడానికి రాజకీయ నేతలు ప్రజలు పోలీసులకు సహకరించాలన్నారు. ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో షాబాద్ సిఐ కాంతారెడ్డి ఎస్సైలు ప్రదీప్, వీరబ్రహ్మం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మాదిగల ఆత్మగౌరవం కోసమే ఆర్ఎస్ ప్రవీణ్‌కు మద్దతు పలకండి

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మబ్బు సాయిలు



**(ప్రజాజ్యోతి మే04/ తలకొండపల్లి)** సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలోని మాదిగల అందరి ఆత్మగౌరవం కోసం కాంగ్రెస్ పార్టీని ఓడించేందుకు మాదిగలంతా ఐక్యం కావాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు, మంగ్లీ విజయ్, మబ్బు సాయిలు తెలిపారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్ మండల కేంద్రంలో శనివారం నాడు శ్రీ లక్ష్మీ గార్డెన్ లో కల్వకుర్తి తాలూకా స్థాయి మాదిగల సన్నాహక సమావేశం ఆమనగల్ ఎమ్మార్పీఎస్ మాజీ అధ్యక్షులు నాయకులు పసుపుల సాయిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన మబ్బు సాయిలు, మంగ్లీ విజయ్ కుమార్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలను ఏమాత్రం గుర్తించడం లేదని, తెలంగాణ రాష్ట్రంలో మూడు పార్లమెంట్ స్థానాలకు గాను ఒక పార్లమెంట్ స్థానానికి కూడా మాదిగ కులానికి ఇవ్వకపోవడం కాంగ్రెస్ పార్టీ అహంకారానికి నిదర్శనం అన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానానికి ఖమ్మం జిల్లాకు చెందిన మల్లు రవికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. నాగర్ కర్నూల్ ప్రాంతానికి చెందిన మేధావ, విద్యావంతుడు మాజీ ఐపీఎస్ అధికారి అయినా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను మాదిగ కులస్తులందరూ ఐక్యమై గెలిపించేందుకు కృషి చేయాలి అన్నారు. ఆత్మగౌరవం కోసమే కల్వకుర్తి తాలూకాలోని మాదిగ కులస్తులందరూ ఐక్యమై పార్టీలకతీతంగా మన కులానికి చెందిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కు ముకుమ్మడిగా ఓట్లు వేసి గెలిపించాలని వారి సందర్భంగా తెలియజేశారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గం వర్గంలోని అన్ని మండలాలకు చెందిన 200 మంది మాదిగ కులస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కడ్తాల్ మండల పరిషత్ ఉపాధ్యక్షులు ఆనందు, తలకొండపల్లి సర్పంచ్ లలిత జోతయ్య, తాంద్ర సర్పంచ్ బొల్లె సుశీల ఈశ్వర్, అంబేద్కర్ పూలే జాతర వ్యవస్థాపకులు జి సుధాకర్,టిఆర్ఎస్ నాయకులు పసుపుల సాయిలు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు దరువుల శంకర్,గుమ్మకొండ రాజు,విటాయిపల్లి రమేష్, బండగల చందు,సంపత్ కుమార్,వంకేశ్వరం డప్పు భీమయ్య,జంతుక అల్లాజీ పసుపుల రంజిత్, తక్కలపల్లి రాజేందర్, సుధాకర్, మంగళపల్లి నరసింహ,కిరణ్ శేఖర్, యాదయ్య,పడాల తానయ్య, జంతక గిరిఇతరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల పార్లమెంట్ ప్రజల మద్దతు కొండాకి: సంగీతా రెడ్డి



**శేరిలింగంపల్లి,మే04(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ చేవెళ్ల అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి ప్రజలందరి ఆశీర్వాదం ఉందన్నారు ఆయన సతీమణి కొండా సంగీతా రెడ్డి. శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని కొండాపూర్, సయ్యద్ నగర్ లో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా సంగీతా రెడ్డి మాట్లాడుతూ మీ 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందుతారని ధీమా వ్యక్తం చేశారు. అని వర్గాలకు ప్రజలు మరోసారి నరేంద్ర మోడీ పాలనను కోరుకుంటున్నారని ఆమె చెప్పారు. తమ భవిష్యత్తు తమ పిల్లల భవిష్యత్తు బాగుండాలంటే నరేంద్ర మోడీని మరోసారి ప్రధాని కావాలని వారు భావిస్తున్నారని కొండా సంగీతా రెడ్డి తెలిపారు. ఈ ప్రచార కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన బిజెపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన ముడిమ్యాల మాజీ సర్పంచ్

### – బిజెపి పార్టీ కండువా కప్పి బిజెపిలోకి ఆహ్వానించిన కొండ విశ్వేశ్వర్ రెడ్డి





**చేవెళ్ల మే 04(ప్రజా జ్యోతి):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముడిమ్యాల మాజీ సర్పంచ్ శేరి స్వర్ణలత దర్శన్, మార్కెట్ కమిటీ సభ్యులు గోనే కరుణాకర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. శనివారం చేవెళ్ల ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి శేరి నర్సింగ్ రావు అసెంబ్లీ ఇంచార్జ్ ప్రభాకర్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి అనంతరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బిజెపి ఎంపీ అభ్యర్థి కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు కేఎస్ రత్నం బోడిగే శోభ సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి బిజెపి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... పార్లమెంట్ ఎన్నికలు బిజెపి గెలుపు కోసం కృషి చేయాలన్నారు. మాజీ సర్పంచ్ మాట్లాడుతూ... దేశంలో మోడీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నచ్చే పార్టీలో చేరామన్నారు. చేవెళ్లలో కొండ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. బిజెపి పార్టీలోకి చేరిన వారు వార్డు సభ్యులు గుండాల లక్ష్మీనరసింహులు, లావణ్య దుర్గేష్, జూకంటి కృష్ణ, కో ఆప్షన్ నెంబర్ కావాలి రమేష్, గోనే రాంరెడ్డి, మల్గొని శీను, వీరేష్ మంగలి ఆంజనేయులు, సుధాకర్ మహేందర్ బాలరాజ్ రాములు జంగయ్య అమరేందర్ లక్ష్మయ్య కుమ్మరి శ్రీకాంత్ విజయ్ రజినీకాంత్ సురేష్ మల్లేష్ సంకేపల్లి మహేందర్ రాము రవి, మహేందర్ కృష్ణ గోపాల్ పార్టీలోచేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు వెంకటేష్ రాములు రాఘవేందర్ మహేందర్ కృష్ణ మల్లేష్ పాల్గొన్నారు.

## చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపు ఖాయం

– కూకట్‌పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ బస్తీ దావఖాన కార్నర్ మీటింగ్

పాల్గొన్న కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవి కుమార్ యాదవ్





**కూకట్‌పల్లి, మే 04 (ప్రజా జ్యోతి) :** సార్వత్రిక ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ భారతీయ జనతా పార్టీలోకి చేరికలు జోరుగా సాగుతున్నాయి. చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అభ్యర్థి గెలుపు కోసం శేరిలింగంపల్లి నియోజకవర్గం లో పలు ప్రాంతాలలో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేసి జనాలను చైతన్య పరుస్తూ దేశానికి నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ భారీ సంఖ్యలో జాయినింగ్ కార్యక్రమాలను రవి కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశము మొత్తం నరేంద్ర మోడీని మరోసారి ప్రధానమంత్రి చేయడానికి సంకల్పించిందన్నారు. ఆయన నాయకత్వంలోని భారతదేశం బలమైన ఆర్థిక శక్తిగా అభివృద్ధి చెందిందని, 2047 నాటికి ప్రపంచంలో అగ్రరాజ్యంగా భారతదేశం ఆవిర్భవించబోతుందని రవి కుమార్ యాదవ్ ఆకాంక్షించారు. సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంట్ నుంచి 2 లక్షల భారీ మెజారిటీతో తనను ప్రజలు గెలిపించబోతున్నారని బిజెపి నాయకులు, కార్యకర్తలు మరింత కష్టపడి ఆ మెజార్టీని భారీగా పెంచాలని రవి కుమార్ యాదవ్ సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు తెలంగాణలో ఇకపై భవిష్యత్తు లేదని రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తెలంగాణలో ఏర్పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇంచార్జ్ కేశవరావు, అధ్యక్షులు భూపాల్ రెడ్డి, అరుణ్ ,రాజారెడ్డి, పర్వతాలు యాదవ్, బాలు యాదవ్, సాయి ,మురళి, శ్రీకాంత్ యాదవ్, గోవర్ధన చారి, రమేష్ యాదవ్, రఘునాథ్, సిద్దయ్య ,హనుమంతరావు, రవికుమార్, పవన్, కవిత తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

– కుమ్మెర గ్రామంలోని వ్యవసాయ పొలంలో ఘటన



**చేవెళ్ల మే 4 (ప్రజా జ్యోతి):** గుర్తు తెలియని మతిస్థిమితం లేని వ్యక్తి మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చేవెళ్ల మండలం కుమ్మెర గ్రామంలోని వ్యవసాయ పొలంలో చెట్టు కింద పడుకుని మరణించాడనీ చనిపోయిన వ్యక్తి గురించి పోలీసులకు సమాచారం అందగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు చేవెళ్ళ పోలీసులు తెలిపినారు. మృతునికి హిందీ భాష తెలిసినట్టు పోలీసులు భావిస్తున్నారని అనారోగ్య కారణాల వల్ల మరణించి ఉండవచ్చని మృతుని వివరాలు తెలిసినవారు చేవెళ్ల పోలీసుకు సమాచారం ఇవ్వగలరు.

### మే 17 నుండి 19 వరకు మేథడిస్ట్ జాతర

## గోడ పత్రిక ఆవిష్కరణలో డి ఎస్ జాన్ వేస్లీ, నాయకులు



**జహీరాబాద్, మే 04( ప్రజా జ్యోతి న్యూస్ )** పట్టణ పరిధిలోని ఎమ్ ఆర్ హెచ్ ఎస్ ఆవరణలో గల ప్రార్థన మందిరం సమీపంలో శనివారం ఈ నెల 17, 18, 19 తేదీలలో నిర్వహించే మేథడిస్ట్ జాతర అల్లీపూర్, గోడ పత్రిక, ప్రచార పత్రికాలను ఆవిష్కరించిన మెథడిస్ట్ డిఎస్ జాన్ వెస్లీ, మెథడిస్ట్ రాష్ట్ర నాయకులు ఇమాన్యుల్, జిల్లా లే నాయకుడు జాన్, పాస్టర్స్ కమిటీ మెంబర్స్ నాయకులు పురాతన మెదక్ లు పాల్గొని భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనంత్ నవీన్ కుమార్, నాథనియల్ వివిధ గ్రామాల పాస్టర్ లు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రచార పర్వం

– శ్రీరంగాపూర్ గ్రామ ప్రచారంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి

– షాద్‌నగర్ లారీ ఓనర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు,

షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో కార్నర్ మీటింగ్




**కొత్తూరు మే 04 (ప్రజా జ్యోతి)** శ్రీరంగాపూర్ గ్రామంలో బలమైన నాయకుడు సయ్యద్ సాధిక్ బాయ్ అనీ మాజీ జెడ్పిటి శ్యాంసుందర్ రెడ్డి కొనియాడారు. సాదిక్ మనకు తోడు అవ్వడం వల్ల శ్రీరంగాపూర్ గ్రామంలో పార్లమెంట్ అభ్యర్థికి భారీ మెజార్టీ వస్తుందని ధీమా వ్యక్తం చేసిన కొందుర్గ్, చౌద్దరిగూడ ఎలక్షన్ ఇంచార్జ్ శ్యాంసుందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొందుర్గ్ మాజీ సర్పంచ్ ఆదిలక్ష్మి యాదయ్య,ఉమ్మడి మండలాల పిఎసిఎస్ ఛైర్మెన్ దామోదర్ రెడ్డి, కొందుర్గు మండల్ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పురుషోత్తం రెడ్డి,ఎంపీటీసీ మల్లేష్ గౌడ్,పర్వతపూర్ మాజీ డిప్యుటీ సర్పంచ్ నర్సింలు, తెలంగాణ లారీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సయ్యద్ సాధిక్, అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ జంగయ్య, మాజీ డిప్యూటీ సర్పంచ్ రమేష్, రవీందర్ యాదవ్, వార్డు మెంబర్ గోపాల్, భుజంగారెడ్డి,మల్లేష్, సి అశోక్, పాపయ్య, నర్సింలు, అక్బర్, సైఫాన్, రషత్ పాషా, బాలరాజ్, ఆరిఫ్, హైమద్, ప్రభాకర్,కొందుర్గ్ మండలం జెనరల్ సెక్రెటరీ సురేష్,ఎస్సి సేల్ మండల అధ్యక్షుడు నరేందర్,షాద్నగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ జెనరల్ సెక్రెటరీ తీగల పల్లి గోపాల్,పల్లె మహేందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డీ,శ్రీరంగపూర్ మాజీ సర్పంచ్ నర్సింలు, జంగయ్య, బాబ్మియ మహేందర్గౌడ్, సురేష్, నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్రంలో కేసీఆర్ చక్రం తిప్పడం ఖాయం: కోల సద్గుణ





**ప్రజా జ్యోతి, సిద్దిపేట, బొబ్బాయి పల్లి :** కెసిఆర్ ని ఈసారి ముఖ్యమంత్రి చేయలేకపోవడం దురదృష్ట కరమని, ఇప్పటికైనా ఎంపీ ఎన్నికల్లో అన్ని సీట్లు గెలిపిస్తే కేంద్రంలో కేసీఆర్ చక్రం తిప్పుతారని ఎన్ఆర్ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు కోల సద్గుణ, తాజా మాజీ సర్పంచ్ కోల శ్రీనివాస్ అన్నారు. కుకునూరుపల్లి మండలం బొబ్బాయిపల్లి గ్రామంలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఇంటికి వెళ్లినా కాంగ్రెస్ వచ్చాక మాకు కష్టాలు మొదలయ్యాయని వరికి బోనస్ ఇస్తామని మాయమాటలు చెప్పి ఇప్పుడు దాటవేస్తున్నారని అన్నారు. ఇప్పటికే చాలా విషయాల్లో నష్టపోయామని ఇప్పుడు ఎంపీ ఎలక్షన్లో కూడా ఓడిపోతే ఇంకా నష్టపోతామని అందుకే బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన వెంకటరామిరెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఫ్యాక్స్ వైస్ చైర్మన్ పిస్క అమరేందర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నర్ర జైపాల్ రెడ్డి, ఎంపీటీసీ భూములు గౌడ్, శివరాత్రి బాబు, అన్నమైన సంపత్, గౌటి సంపత్, రిప్పల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం



**చిన్నకోడూర్ ,మే 4(ప్రజాజ్యోతి):** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎంపీపీ కూర మాణిక్య రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి ప్రచారం నిర్వహించారు .విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని కారు గుర్తుకు ఓటు వేయాలని మెదక్ ఎంపీని ఆశీర్వదించి అభ్యర్థి వెంకటరామిరెడ్డిని ఎంపీగా భారీ మెజార్టీతో గెలి పించాలి. పార్లమెంటుకు పంపిస్తే సిద్దిపేట మరింత అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమములో మాజీ సర్పంచ్ ఉమేష్ చంద్ర,బొల్లం చంద్రం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు మధుసూదన్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ శాంతి కోసం ప్రార్థన చేయండి

– మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్



**సిద్దిపేట టౌన్ ప్రజాజ్యోతి :** సిద్దిపేట జిల్లా నుండి హజ్ యాత్రకు వెళుతున్న ముస్లిం సోదరులు ప్రపంచ దేశాల్లో శాంతి కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుసేన్ కోరారు. హజ్ యాత్రకు వెళుతున్న జిల్లా వాసులకు రెండవ తర్బియత్ శిక్షణ కార్యక్రమం శనివారం పూర్తయ్యింది. అలాగే వారికి ప్రభుత్వం తరపున వాక్సినేషన్ కార్యక్రమం కూడా నిర్వహించారు ఈ సందర్భంగా వైద్య సిబ్బంది యాత్రికులను వాక్సిన్ లను వేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్ మాట్లాడుతూ ముస్లిం లకు అత్యంత పవిత్రమైనది హజ్ యాత్ర అని అన్నారు. మీరందరు అదృష్టవంతులని హజ్ యాత్రకు వెళుతున్నారని మన దేశం కోసం, ప్రపంచ దేశాలలో శాంతి నెలకొని విధంగా ప్రార్థనలు చేయాలని సూచించారు. దాదాపు 150 దేశాల నుండి ముస్లిం లు హజ్ యాత్రకు సౌదీ అరేబియా వస్తున్నారని మీరందరు సంయమనం పాటించాలన్నారు. హజ్ చేయాడానికి కావాల్సిన వాటిని జాగ్రత్తగా పెట్టుకోవాలని.. సౌదీ లో అన్నిరకాల వసతులు ఏర్పాటు చేస్తారని కానీ లక్షల్లో హాజీ లు ఉంటారు కాబట్టి మీ మీ జాగ్రత్తలు తప్పక అవసరం అన్నారు. హజ్ యాత్ర పరిపూర్ణం చేసి ఆనందంగా తిరిగిరావలని ఆకాక్షించారు. ఈసందర్భంగా హాజ్ యాత్రికులకు ఘంగాన సన్మానించారు. కార్యక్రమంలో హజ్ కమిటీ సభ్యులు ఫక్రుద్దీన్,కరీం జుబేర్ హుసేన్, గౌస్ మోహినోద్దిన్,ఫరీద్, ఉబేద్, అరిఫ్ ,సాజిద్,మన్సూర్, అక్బర్ నవాబ్ షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాకీర్ హుస్సేన్ వర్ధంతి



**సిద్దిపేట ప్రజాజ్యోతి :** భారత రత్న డా, జాకీర్ హుస్సేన్ ను భారతీయులు ప్రతి ఒక్కరు స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అంజుమాన్ మూహబ్బనే ఉర్దూ సంస్థ సభ్యులు మిస్కిన్, సాజిద్, అరిఫ్ ఇలియాజ్, పాషా పేర్కొన్నారు. భారత దేశ మాజీ రాష్ట్రపతి జాకీర్ హుస్సేన్ వర్ధంతిని పురస్కరించుకుని శుక్రవారం సంస్థ ఆధ్వర్యంలో ఆయనకు ఘన నివాలి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రముఖ ఆర్థికవేత్త, రాజకీయవేత్త, విద్యావేత్తగా డాక్టర్ హుస్సేన్ వారసత్వం తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉందన్నారు. ఆయన పనితీరు భారతదేశం మెరుగుదలకు అంకితమైన ఒక అద్భుతమైన ప్రయాణానికి నాంది పలికిందన్నారు. ఇది దేశ చరిత్ర విద్యా రంగంపై అత్యుద్భుత ప్రభావం చూపిందన్నారు. భారతదేశంలోని హైదరాబాద్‌లో ఫిబ్రవరి 8, 1897న జన్మించిన డాక్టర్ జాకీర్ హుస్సేన్ ఖాన్ భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన ప్రముఖ ఆర్థికవేత్త, రాజకీయవేత్త, విద్యావేత్త. 23 సంవత్సరాల వయస్సులో ఆయన జామియా మిలియా ఇస్లామియాగా పిలువబడే నేషనల్ ముస్లిం యూనివర్శిటీని సహ-స్థాపించారని తెలిపారు. విద్య పట్ల తన ప్రారంభ నిబద్ధతను ప్రదర్శించారని జర్మనీలో ఎకనామిక్స్‌లో పీహెచ్‌డిని అభ్యసించినప్పటికీ, విద్య పట్ల ఆయనకున్న అంకితభావం జామియా మిలియా ఇస్లామియాను 1927లో మూసివేయకుండా కాపాడేందుకు భారతదేశానికి తిరిగి రావడానికి దారితీసిందన్నారు. అలీఘర్ ముస్లిం యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా ఆయన పదవీకాలం వరకు విద్యకు అతని సహకారం విస్తరించిందని, అక్కడ ఆయన సంస్థను కీలక సమయాల్లో నడిపించాడని తెలిపారు, దాని నిరంతర అభివృద్ధికి భరోసా ఇచ్చాడని తెలిపారు. ఆయన దూరదృష్టితో కూడిన నాయకత్వం సమాజానికి ఆయన చేసిన అమూల్యమైన కృషికి 1954లో పద్మవిభూషణ్‌తో సత్కరించారని రాజకీయాల్లోకి మారడం ద్వారా, హుస్సేన్ 1956లో రాజ్యసభ సభ్యుడిగా, భారత పార్లమెంటు సభ్యునిగా పనిచేశారని గుర్తు చేశారు. 1963లో ప్రతిష్టాత్మకమైన భారతరత్నతో సహా అనేక ప్రశంసలను సంపాదించి, హుస్సేన్ ప్రయాణం భారతదేశానికి మూడవ రాష్ట్రపతిగా చరిత్ర సృష్టించడంలో ముగిసిపోయిందన్నారు, మ దేశంలో అత్యున్నత పదవిని చేపట్టిన మొదటి ముస్లింగా, హుస్సేన్ అధ్యక్ష పదవికి ప్రతీక అన్నారు. మే 3, 1969న పదవిలో మరణించిన మొదటి భారత రాష్ట్రపతి అయ్యారని, విద్యా సంస్కరణలు, రాజకీయ సమగ్రత, భారతదేశం యొక్క అభివృద్ధి పట్ల తిరుగులేని నిబద్ధత యొక్క వారసత్వాన్ని వదిలిపెట్టాడన్నారు. అలీఘర్ ముస్లిం యూనివర్శిటీకి చెందిన ఇంజినీరింగ్ కాలేజ్ అతని హయాంలోనే స్థాపించారని తెలిపారు. విద్యలో ఆయన చేసిన సంస్కరణల మూలంగా ఈరోజు వందల మంది జమియా మిల్లియ యూనివర్సిటీ నుండి కుల మాతాలకు అతీతంగా సివిల్ సర్వీసెస్ కి ఎంపిక అవుతున్నారని తెలిపారు.

# ఘనంగా పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణం





**ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :** సిద్దిపేట జిల్లా కొండపాక మండలం దుద్దెడ గ్రామంలోని పెద్దమ్మ దేవాలయం మూడవ పంచమ వార్షికోత్సవ వేడుకలు మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా జరిగాయి. శనివారం రోజున పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణ మహోత్సవం వేదమంత్రాల నడుమ ఉదయం గొల్లపల్లి రఘు రామ శర్మ, కోట శ్రీనివాస శర్మ చేతుల మీదుగా ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన యాదవులు అమ్మవారికి పుస్తెమట్టెలను అందజేశారు. కళ్యాణనికి దుద్దెడతో పాటు పరిసర గ్రామల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు పొందారు. అనంతరం జరిగిన మాహా అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ప్రసాదం తీసుకున్నారు. సాయంత్రం ముదిరాజ్ లు అందరూ కలిసి అమ్మవారికి బోనాలు సమర్పించారు. రాత్రి కాకి పడిగెల వారిచే పెద్దమ్మ ఒగ్గు కథ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే, డిసిసి జిల్లా అధ్యక్షుడు తుంకుంట నర్సారెడ్డి, డిసిసిబి చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, ఎఫ్డిసి మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, బారాస రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ, జాగృతి రాష్ట్ర నాయకుల అనంతుల ప్రశాంత్, బారాస మండల అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు, దుద్దెడ మాజీ సర్పంచ్ ఆరే పల్లి మహదేవ్, ఎంపిటిసి గురజాడ బాలాజీ, ఉపసర్పంచ్ గుండేల్లి ఆంజనేయులు, తదితరులు హాజరయ్యారు. కళ్యాణ వేడుకల్లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు, ఉత్సవ నిర్వహకులు ధన్యావాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మిద్దె శివకుమార్, పెద్దమ్మ గుడి కమిటీ అధ్యక్షుడు కాట రమేష్, ప్రధాన కార్యదర్శులు పోతుగంటి నాగరాజు, చిలుముల శ్రీనివాస్, చిలుముల రామ్మోహన్, చిలుముల కనకయ్య, పాతర్ల కొండల్, కాట కిష్టయ్య, దయ్యాల బాల్ నర్సు, మిద్దె చంద్ర మౌళి, మిద్దె శంభయ్య, జగపతి నర్సింలు, కాట నరేశ్, కాట ఆంజనేయులు, గొడుగు కిష్టయ్య, , జగపతి నాగులు, గూడెం శంకర్, చిక్కుడు భాను, తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం మధు గెలవడం ఖాయం

– సిద్దిపేటలోని 11 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**సిద్ధిపేట టౌన్ ప్రజాజ్యోతి:** బిఆర్ఎస్ బిజెపి పార్టీలు తోడు దొంగలు అని వారిని నమ్మితే రాష్ట్రాన్ని దేశాన్ని నిండా ముంచేస్తారు అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ. పట్టణ అధ్యక్షులు అత్తూ ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని 11వ వార్డులో పట్టణ అధ్యక్షుడు అత్తూ ఇమామ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు ని గెలిపించాలని కోరుతూ గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇద్దరు మాట్లాడుతూ కవితను జైలు నుంచి బయటకు తీసుకవచ్చేందుకే బిఆర్ఎస్ బీజేపీలు చీకటి ఒప్పందం చేసుకున్నారని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ గెలుపొందితే కేంద్రంలో ఏమైనా అధికారంలోకి వస్తుందా అని అన్నారు. గెలిచిన ఎంపీ సీట్లను మోడీకి తాకట్టు పెట్టి కవితను జైలు నుండి బయటకు తీసుకవస్తారని అన్నారు. కాళేశ్వరం లో లక్షల కోట్లు అవినీతికి పాల్పడితే కేంద్రం ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. పదేళ్లలో రాష్ట్రంలో దేశంలో మోడీ కేసీఆర్ ప్రజలకు రక్షణ లేకుండా చేశారని స్కాం లు చేస్తూ ఒకరికొకరు సహకరించుకున్నారని అన్నారు. పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచిన మోడీకి ప్రజలు ఎందుకు ఓటు వేయాలో చెప్పాలని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ని ప్రధానిని చేయాలని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పాంచ్ న్యా య్ పథకాలను అమలు చేస్తామని అన్నారు. ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా అవకాశమివ్వలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాడూరి శ్రీనివాస్ గౌడ్ బొమ్మల యాదగిరి మార్క సతీష్ గౌడ్, ముద్దం లక్ష్మి. దాసంజయకలీముద్దీన్ బుచ్చిరెడ్డి సఖి ఆనంద్ రియాజుద్దీన్ రాషాడ్ సాయి ప్రతాప్ శ్రీనివాస్ రెడ్డి సాంబ తదితరు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీలో పలువురు చేరిక



**నంగునూరు ప్రజాజ్యోతి :** నంగునూరు మండలం గట్లమాల్యాల గ్రామంలో శనివారం టిపిసిసి సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గాండ్ల రమేష్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నుండి రాగులు మైసయ్య,మూడికే రాజయ్య. దొంతి చంద్రయ్య, జక్కుల బీరయ్య, పుల్లూరి శ్రీనివాస్, తుజాలాపురం కనకయ్య, మంత్రి రాయమల్లు, ఇంగే శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరినారు వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, టిపిసిసి సంయుక్త కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ ఈ సందర్భంగా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు విజయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేస్తూ భారీ మెజార్టీ సాధించే విధంగా కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని సూచించారు, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష నాయకులు రేవంత్ రెడ్డిని విమర్శిస్తున్నారని అన్నారు, పార్లమెంటు ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవ్వడం ఖాయమని అన్నారు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందని అని అన్నారు, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీలోకి కార్యకర్తలు భారీగా చేరేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు.కుసుంబ రాజేశం. మాటూరి మల్లేశం. ద్యగల రాజు. ఇంకే నర్సింగరావు.తిప్పని రమేష్. కర్నకటి రవీంద్ర చారి. మంగళారపు వెంకటేష్,జంగిటి శ్రీనివాస్, చేర్యాల బాలయ్య బాగు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు,

**గణపురం కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షునిగా మేకల భాస్కర్**

నంగునూరు మండల పరిధిలోని గణపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా మేకల భాస్కర్ ను నియమిస్తూ శనివారం టిపిసిసి సంయుక్త కార్యదర్శి దేవుల పల్లి యాదగిరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తప్పేట శంకర్ లు నియామక పత్రాన్ని భాస్కర్ కు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిఆర్ఎస్ చేసిన మోసాలకు ప్రజలు విసిగిచెంది శాసనసభ ఎన్నికల్లో ప్రజలు ఓడించారని అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ ఒక్క ఎంపీ సీటు కూడా రాదని అని అన్నారు, పార్టీలో పదవి ఉన్నా లేకున్నా క్రమశిక్షణతో పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అచ్చిన సత్తయ్య, చెలికాని యాదగిరి,బాగు శ్రీకాంత్,జంగిటి శ్రీనివాస్, అనరాజు నాగరాజు,చేర్యాల బాలయ్య ,శ్రీకాంత్,బండారి రాజు,నాగరాజు ,తిరుపతి, ఆరెపల్లి సురేష్, శ్రీనివాస్ రెడ్డి, గోనెపల్లి రాజు, కృష్ణ,యూత్ కాంగ్రెస్ నాయకులు గణపురం గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# వడ్డె యాదయ్య మరణం బాధాకరం

– మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి



**తొగుట మే04 (ప్రజా జ్యోతి):** వడ దెబ్బకు గారై మండలంలోని వెంకట్రావుపేట కు చెందిన వడ్డె యాదయ్య అకస్మాత్తుగా మరణించారు..విషయం తెలుసుకున్న మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీడిపల్లి రాంరెడ్డి ఆయన మృతదేహానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం అందించారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు వారికి రూ.4000 ఆర్థిక సహాయం అందించారు..నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీకి అండగా ఉంటున్న యాదయ్య మరణం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.. పరామర్శించిన వారిలో గ్రామ పార్టీ అధ్యక్షులు పులిగారి శివయ్య, బూత్ అధ్యక్షులు డబ్బికారి పెంటొజి, పిట్ల వెంకటయ్య, నాయకులు సుతారి రాములు, బండారు స్వామి గౌడ్, పాత్కుల బాలయ్య, ఈదుగాళ్ల పర్శరాములు, కంకనాల స్వామి, ఎంగలి సత్తయ్య, పులిగారి లక్ష్మన్, ఎంగలి రాములు, ఎంగలి యాదయ్య, బొగ్గుల పెంటయ్య, సుతారి రాంబాబు, రామచంద్రం, వడ్డె రాములు తదితరులు ఉన్నారు.

## ఇందుప్రియల్ గ్రామంలో గడపగడపకు

# తిరుగుతూ వెంకట్రాంరెడ్డి కి ఓటు వేసి గెలిపించాలి

– దౌల్తాబాద్ జడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్

**రాయపోల్ /దౌల్తాబాద్ మే 4 (ప్రజా జ్యోతి)** దౌల్తాబాద్ మండల పరిధిలోని ఇందుప్రియాల్ గ్రామంలో జడ్పీటీసీ రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మెదక్ బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెంకట్రాంరెడ్డి గెలుపు కోసం ఇందుప్రియల్ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి రణం జ్యోతి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సిద్దిపేట కలెక్టర్ గా వెంకటరామిరెడ్డి చాలా అభివృద్ధి పనులు జరిగాయని. ఈరోజు ఎండాకాలంలో చెరువులు నిండుతున్నాయంటే



కేసీఆర్, హరీష్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మన వెంకటరామిరెడ్డి వలన పనులే ఈరోజు ఆదర్శంగా కనబడుతున్నాయి. రైతులు కూడా యాసంగి పంట పండింది అంటే అది వీళ్ళ కృషి ఫలితమే అని చెబుతున్నారు. ప్రతి ఇంటికి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డికి ఓటు వేయాలని చెప్పడంతో వాళ్లే మాకు కేసీఆర్ ప్రభుత్వము ఉన్నప్పుడు రైతుబంధు, కల్యాణ లక్ష్మి ఇంటింటికి నల్ల రావడం కానీ 24 గంటలు కరెంటు గానీ మాకు వస్తుండే ఇప్పుడు అన్ని సమస్యలు ఎదురవుతున్నాయి. కేసీఆర్ నిలబెట్టిన అభ్యర్థి వెంకట్రాంరెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపిస్తము అన్నారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం ప్రెసిడెంట్ దేవేందర్, ఎంపీటీసీ మల్లేశం, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు వేంపల్లి శ్రీనివాస్, నాయకులు తదితరులు ఉన్నారు.

## వీరరెడ్డిపల్లి గ్రామంలో

# ఇంటింటి ప్రచారం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

– గ్రామ అధ్యక్షుడు తిరుడు స్వామి



**రాయపోల్ మే 4 (ప్రజా జ్యోతి):** మెదక్ పార్లమెంటు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి నీ గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలని వీరారెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడు తిరుడు స్వామి అన్నారు. శనివారం రాయ-పోల్ మండలం వీరారెడ్డి పల్లి గ్రామంలో ఇంటింటా తిరుగుతూ కార్ గుర్తుకు ఓటేయాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజలు గుర్తించాలన్నారు. కెసిఆర్ పాలనలో పల్లెలు, రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నో ఆరు గ్యారంటీల పథకాలు అమలు చేస్తామని మాయ మాటలు చెప్పి మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలలో ఒకటి కూడా అమలు చేయలేదన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి వెంకటరామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కారు గుర్తుకు ఓటు వేసి బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గంగరాజు ,గొల్ల శీను, రాగి వీరస్వామి, వీరేశం, మల్లేశం తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

– మ్యాకల కనకయ్య ముదిరాజ్

**మర్కూక్ మే 04(ప్రజాజ్యోతి )**సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామంలో కోనమైన ఎల్లయ్య అకాల మరణం చెందిన విషయాన్ని తెలుసుకున్న బిఆర్ఎస్ బీసీ సెల్ మండల అద్యక్షుడు మ్యాకల కనకయ్య ముదిరాజ్ శనివారం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపి తక్షణ సహాయంగా 4వేల ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు నర్సింలు,కృష్ణ,ప్రభాకర్ తదితరులు ఉ న్నారు.



# కొత్తపల్లి గ్రామంలో బీటీ రోడ్డు పనులు పునః ప్రారంభం



**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 4 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో బీటి రోడ్డు,కల్వెట్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శశిధర్ రెడ్డి,ఎడ్ల మన్యం,పెంటల చెన్నయ్య,కర్నే శీను,జంబుల నరేందర్, జ ంబుల రాజు జనార్ధన్, కర్నే అంజయ్య, మహేష్, శేఖర్, పెంటల నర్సింలు, అంజి,గోపాల్, పాండు,పెంటయ్య,సుర్క నరసింహులు, కర్నే మనం కొండ మరియు గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిలకు ఓటు వేస్తే మళ్లీ మన బ్రతుకులు వలసలే

– బిఆర్ఎస్ నాయకుడు మడిగే శ్రీనివాస్ ముదిరాజ్



**కొడంగల్ మే 4 ప్రజా జ్యోతి న్యూస్** మహబూబ్ నగర్ పార్లమెంటు లోక్ సభ స్థానానికి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి ఆదేశానుసారం రెండవసారి సేవలు అందించేందుకు బి ఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి కీ ఓటు వేసి గెలిపిద్దామని దౌల్తాబాద్ మండలంలోని కుదు-రుమళ్ళలోని పలు గ్రామాలలో మడిగే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో రైతులకు ఎలాంటి డోకా లేకుండా 24 గంటల ఉచిత కరెంటు అందించిన నాయకుడు గౌరవ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గారే అని, వారి నాయకత్వంలో తెలంగాణ శశ్యామలం చేశామని ప్రస్తుత కాంగ్రెస్ నాయకులు వచ్చిన ఐదు నెలల్లోనే తెలంగాణ రైతాంగ పంటలను ఎండబెట్టి , భూములను పడావుకు పెట్టే పరిస్థితికి తీసుకువచ్చారని మళ్లీ ఎంపిగా కాంగ్రెస్ బిజెపిలకు అవకాశం కల్పిస్తే మన ప్రాంతాలు మళ్ళీ వలస పోయే అవకాశం దాపురిస్తుందని అన్నారు. ఇకనైనా ప్రజలు మేలుకొని టిఆర్ఎస్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి గారికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో, పి వెంకట్ రాములు మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ గెలుపుతోనే మల్కాజిగిరి అభివృద్ధి: సంతోష్ కుమార్



**మౌలాలి, మే 4, (ప్రజా జ్యోతి):** బీజేపీ గెలుపు తోనే మల్కాజిగిరి అభి వృద్ధి సాధ్యమని ఓబీసీ మోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్ అన్నారు. మల్కా జిగిరి పార్లమెంట్ నియోజ కవర్గం బిజెపి అభ్యర్థి ఈటల రాజేందర్ కు మద్దతుగా, ఆయనను భారీ మెజారిటీతో గెలిపిం చాలని కోరుతూ శనివా రం 137 వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని బూత్ నెంబర్ 188 లో నిర్వహిం చిన ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన ఇంటింటి కీ వెళ్ళి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తు న్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీజేపీ ఎంపీగా ఈటల రాజేందర్ ను గెలిపించుకుంటే, ఆయన కేంద్రం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పేదలకు అందేలా కృషి చేస్తారని చెప్పారు. నరేంద్ర మోదీ సహాకారంతో అవసరమై న నిధులు తీసుకుని వచ్చి,మల్కాజిగిరిలోని రైల్వే గేట్ల వద్ద ఏళ్ళ తరబడి అపరిష్కృతంగా ఉన్న ఆర్ యుబీ, ఆర్ ఓబి నిర్మాణ పనులను చేపడతారని తెలిపారు. మల్కాజిగిరి సమగ్రాభి వృద్ధికి ప్రతి ఒక్కరూ 'కమలం పువ్వు' గుర్తు కు ఓటు వేసి, మల్కాజిగిరి లో ఒక్కసారి బిజెపిని గెలి పించాలని ఆయన కోరా రు. ఈ కార్యక్రమంలో బూత్ ప్రెసిడెంట్ లలిత, ఉదయ్ కుమార్,అంశ మ్మ, మణెమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని గెలిపించాలని ప్రచారం




**మౌలాలి, మే 4 (ప్రజాజ్యోతి):** మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు ఆదేశాలు మేరకు శనివారం కాంగ్రెస్ సీనియర్ నాయ కుడు పిట్టల నాగరాజు ఆధ్వర్యంలో వినాయక్ నగర్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మల్కాజిగిరి ఎంపీ అభ్యర్థిని సునీత మహేందర్ రెడ్డి కు మద్దతుగా ఆయన ఇంటి ఇంటికి వెళ్ళి కరపత్రాల ను పంపిణీ చేస్తూ , 'చేతి' గుర్తు కు ఓటు వేసి 'కాంగ్రెస్'ను గెలిపించాలని ప్రజలను ఓట్లు అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడు తూ..,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజులలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆరు గ్యారంటీల అమలుపై ప్రత్యేక శ్రద్ధ చూపారని తెలిపారు. ఇప్పటి వరకూ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారంటీలను అమలు చే సిందన్నారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం సదుపా యం, ఆరోగ్యశ్రీ, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, ఉచితకరెంటు తదితర సంక్షేమ పథకాలను అమలు పరిచిందని ఆయన తెలిపారు.ఆగస్ట్ 15 లోపు తెలంగాణ రైతాం గానికి రూ 2 లక్షల రుణమాఫీ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఇచ్చారని చెప్పా రు. త్వరలో జరుగ బోతున్న ఎంపీ ఎన్ని కలలో ప్రజలు 'హస్తం' గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ ను ఆశీర్వదించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో వినాయక్ నగర్ డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మరో ఇరవై ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే

- భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి
- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని బారి మెజారిటీతో గెలిపించాలి
- పాల్గొన్న ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి



**యాచారం, మే 04 (ప్రజాజ్యోతి):** బిజెపి గిజెపి లేదు, బిఆర్ఎస్ బతకదు, మరో 20 ఏళ్లు కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మండల కేంద్రంలో శనివారం పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే రంగారెడ్డి, భువనగిరి పార్లమెంట్ ఎన్నికల ఇన్చార్జి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ స్థానిక కాంగ్రెస్ నేతలతో ప్రచారం నిర్వహించారు. రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సోనియాగాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రత్యేక రాష్ట్రాన్ని ఇస్తే ప్రజల ఆకాంక్షలు నెరవేర్చకపోగా గత టిఆర్ఎస్ ప్రభుత్వం గత పదేళ్లుగా ప్రతిపక్షం లేకుండా ప్రశ్నించే గొంతు లేకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందని పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. తన కూతురు జైల్లో ఉంటే పరామర్శించని కేసీఆర్ తెలంగాణ ప్రజల్ని ఎలా ఉద్ధరిస్తారని ఎద్దేవా చేశారు. పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని 80 వేల మెజారిటీతో గెలిపించాలని కోరారు. చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసిన పార్టీ అని పేద ప్రజలకు అండగా ఉండేందుకు ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని ప్రజల కోసం ఇలా అనేకమైన సంక్షేమ పథకాలనెన్నో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిందని అన్నారు. రాష్ట్రంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం 9000 కోట్ల రూపాయల అప్పులు చేసిందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అప్పులు చేసిన విషయాన్ని చూస్తూ కూర్చుందే తప్ప అప్పులతో తెలంగాణ ఆగమవుతుందని ఏనాడు ప్రశ్నించలేదన్నారు. మీ బిడ్డగా తనను ఆశీర్వదించాలని తనను పార్లమెంటుకు పంపాలని కోరారు. ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ..అసెంబ్లీ ఎన్నికల్లో తనకు ఇచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ పార్లమెంట్ అభ్యర్థి కిరణ్ కుమార్ రెడ్డికి ఇవ్వాలని కార్యకర్తలకు సూచించారు. మన ప్రాంతానికి కేంద్ర నిధులు రావాలంటే, అభివృద్ధి జరగాలంటే భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి మండల అధ్యక్షులు మస్క నరసింహ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈసీ శేఖర్ గౌడ్, గజ్జి రామకృష్ణ యాదవ్, రమావత్ శ్రీనివాస్ నాయక్, మహిళా నాయకురాలు అమృత సాగర్, జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్ ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో షబ్బీర్ అలీ సురేష్ షెట్కర్ ప్రెస్ మీట్ నిర్వహించారు

- ప్రతిపక్ష నాయకులు అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారు - కామారెడ్డి జిల్లా యధావిధిగా కొనసాగుతుంది
- ఏకకాలంలో రుణమాఫీ కచ్చితంగా చేస్తాం - నాణ్యమైన కరెంటుని అందించడంలో కాంగ్రెస్ ముందంజ
- మహిళలు ఉచిత బస్సుతో సంతృప్తి చెందారు



**కామారెడ్డి జిల్లా ప్రజాజ్యోతి ప్రతినిధి మే 4.** కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పార్లమెంట్ జహీరాబాద్ అభ్యర్థి సురేష్ శెట్కార్ ప్రెస్ మీట్ షబ్బీర్ అలీ మాట్లాడుతూ...! ప్రియాంక గాంధీ, రేవంత్ రెడ్డిల సభ అనివార్య కారణాల వల్ల ఆరున కాకుండా 9 లేదా 10కి వాయిదా పడింది.మేము ఐదేళ్లు అధికారంలో ఉండబోతున్నాం సిగ్గు లేకుండా బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ప్రెస్ మీట్ పెట్టి ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారు. కామారెడ్డి జిల్లా ను రద్దు చేయబోతున్నారు. రుణమాఫీ చేయలేదని అంటున్నారు. ముమ్మాటికి ప్రజలు నమ్మకూడదు.

**ఎట్టి పరిస్థితుల్లో కామారెడ్డి జిల్లా రద్దు కాదు...!**

ఆగస్టు 15 వరకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభలో వాగ్దానం చేశారు.కాలేజీ భూములు అమ్ముకున్న వాళ్లు ఎమ్మెల్సీ టికెట్ అమ్ముకున్న అవినీతిపరుడు అవినీతి గురించి మాట్లాడుతున్నారు.ఆర్టీసీ లాభాల్లో ఉంది గాని నష్టాల్లో లేదు ఆర్టీసీలో మహిళల రవాణా చార్జీ ప్రభుత్వం చెల్లిస్తుంది.కెసిఆర్ ప్రభుత్వం రైతు రుణమాఫీ పది సంవత్సరాల్లో విడతలవారీగా చేసి రుణమాఫీ మిత్తిలకు కూడా సరిపోలేదు రైతులకు పండించిన పంటను కనీస మద్దతు ధర పెట్టి ప్రభుత్వం కొనలేకపోయింది.ఎందరో రైతులు పంట కుప్పల పైనే ప్రాణాలు వదిలారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక ఎలాంటి ఇబ్బంది లేకుండా పండించిన పంటను కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.మీరు చేసిన అభివృద్ధి ఏమి లేక ఈరోజు జిల్లాలు రద్దు చేస్తారు. రైతు రుణమాఫీ రద్దు చేయడం లేదు అని చౌకబారు మాటలు చెప్పి ప్రజలవద్దకు పోవాలని చూస్తున్నారు. ఇప్పుడు ప్రజలుకాదు మీ నాయకులే మిమ్మల్ని నమ్మడం లేదు అందుకే అందరూ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కరెంటు కోతలు లేకుండా రైతులకు విద్యుత్ అందించాలని అన్నారు. ఏలాంటి ఇబ్బందులకు గురిచేసిన విద్యుత్ అధికారులపై చర్య తీసుకుంటానని అన్నారు.

**జాహి రాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ మాట్లాడుతూ...!**బీబీ పాటిల్ రెండుసార్లు ఎన్నికై ఏం అభివృద్ధి చేశారు..?సర్వేలో ఒడిపోతానని రావడంతో దేవుని పేరు మీద గెలవాలని బీజేపీ లో చేరారు. ఆయన సొంత గ్రామానికి కూడా రోడ్డు వేయలేదు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ప్యాకేజీ 21 పనులు తొమ్మిదేళ్లు అయినా పూర్తి చేయలేరు.దాంతో కామారెడ్డి ఎల్లారెడ్డి నియోజక వర్గాలకు అన్యాయం జరిగింది.ఎంపీ కాగానే నేను బాధ్యత తీసుకొని రెండు లక్షల ఎకరాలకు నీళ్ళు అందిస్తా!

**తెలంగాణ ఉద్యమంలో మేము పని చేశాం..!**

షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో గోదావరి జలాలు కామారెడ్డికి తీసుకొచ్చాం షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో కామారెడ్డి నియోజకవర్గానికి సాగునీటిని కూడా అందిస్తాం అన్నారు.